Reg. No. 1118.

విడిపత్రిక 2 అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Saturday, 16-10-1943 No. 165

మద్రాసుకుకలరాభయం

హెల్తు ఆఫీసరు హెచ్చరిక

మదరాసు, అక్టోబరు 16:— తిరుపతినుండి, పూనమల్లినుండి వచ్చిన ఆస్పత్రికి కలరా చిహ్నములు అనుపడగానే తెండియూరుపేట ఆస్పత్రికి మార్చితిమనియు, నగరంలో ప్రస్తుత స్థితిలో కలరా సులభముగా వ్యాపించును గావున, నగరవాసు లందరు నీరు మరిగించి త్రాగుట, ముదిరిన పదార్థాలు తినకుండా ఆరు నెలల్లో టీకాలు వేయించుకొని వారు టీకాలు వేయించుకొనుట ఉచితమని కార్పొరేషను ఆరోగ్యశాఖాధికారి ప్రకటిస్తున్నారు.

ప్రభుత్వపు గ్రాంటు

మదరాసు రెంగల్పట్టు జిల్లాకలక్టరులకు చెరి రూ 10000 వరదల బాధితులకు సహాయంచేయుటకై ప్రభుత్వం వారు ఖర్చు మంజూరుచేసిరి. మదరాసు కలక్టరుగారు బియ్యం వంటచెరకు విరివిగా పాయ కేంద్రాల వంటశాలలకు యిచ్చి తోడ్పడుచున్నారు.

కీల్పాకుప్రాంతంలో 2000 మంది వరదల వల్ల యిండ్లులేక మాడుచున్నారు. వారికి కార్పొరేషను స్కూలులో బసలిచ్చి కె. వెంకటస్వామినాయుడు, టి. వాసు నాయుడుగార్లు ఏ. ఆర్. పి. సాల్వేషను ఆర్మీవారు భోజనాలు యేర్పాటుచేసిరి.

సౌమ్యపరిస్థితులు

కూవమునదిలో వరద చాలవరకు నిన్న ఉదయానికి తగ్గినది. చుంబరంబాకం చెఱువు నిండియున్నను గట్లు తెగలేదు. తెగకుండ తగు రక్షణ యేర్పాటులు పి. డబ్ల్యు. డి. వారు చేయుచున్నారు.

నగరంలో ముఖ్యంగా పరకువాకం, కెల్లీసు రోడు, వ్యాసరపాడు, పెరంబూరు ప్రాంతాలందు మేకలు, పెయ్యలు, పందికొక్కులు వరదలో చచ్చి వరదపోగానే రోడుప్రక్కల నిలచినవి. వాటి శవములను తీసి కాల్చివేయుటకు కార్పొరేషను కన్వీనరుశాఖవారు, కుప్పువారు విరామంలేకుండా రాత్రింబవళ్లు పనిచేయుచున్నారు. పశువారి చేరీలు కొట్టుకపోయినందున కార్పొరేషను కమిషనరుగారే పనివారికి భోజనాలు యేర్పాటుచేసిరి. యూనియను కార్యదర్శులగు తట్టా రాఘవాచారిగారు కాన్సిలర్లు పి. ఎస్. భామ్యశెట్టిగారు మరికొందరు హెల్తుడిపార్టుమెంటువారికి మిగుల తోడ్పడుచున్నారు. వరదచే నష్టపోయిన పేద ప్రజలకు ప్రభుత్వంవారు నియమించిన కమిటీ వారు ఏ. ఆర్. పి. వారి ద్వారా వంటలు చేయించి అన్నం పెడుతున్నారు, అన్ని ప్రాంతాలు పరిశుభ్రమగుటకు యింకా కొన్ని రోజులు పట్టును. మేయరు స్వయంగా పోయి కొన్నిచోట్లు చూచిరి. ఏ. ఆర్. పి. వారు 30,000 మందికి, కార్పొరేషనువారు 3000, వ్యక్తులగు ధనికులు 7000 మందికి అదివారంనుండి అనుదినం అన్నాలు పెట్టుచున్నారు.

మెడికలు కాలేజి హాస్టలు నివాసులు ఆదివారంనాడు 300 మందికి వారి హాస్టలులో భోజనము పెట్టిరి.

భారత పత్రికలపై నిషేధాలు

గ్రాంటు ఫెర్రిస్ ఖండనము

బొంబాయి, అక్టోబరు 12:— భారతదేశంలో పత్రికా స్వాతంత్ర్యంపైన విధించబడిన నిర్బంధాలు అనుచితమైనవనిన్నీ, శత్రువుకు ఉపకరించగల యుద్ధవార్తల విషయంలో తప్పితే ఇంగ్లండులో ఇలాంటి నిషేధాలు అమలుజరుపబడవనిన్నీ, పార్లమెంటు కన్సర్వేటివుసభ్యులు వింనకమాండరు గ్రాంటు ఫెర్రిసుగారు అభిప్రాయం తెలిపారు.

కాంగ్రెసువారున్నూ, తదితర పక్షముల వారున్నూ భారతస్వాతంత్ర్యం విషయం ప్రస్తుతం కట్టిపెట్టి, అంతకంటె ప్రధానమైన యుద్ధ విజయంకోసం ప్రభుత్వంతో సహకారం చేయవలసిందనీ, కాంగ్రెసుసహకారంతో యుద్ధప్రయత్నం మరికొంత వృద్ధి కావచ్చునాని, కాంగ్రెసుసహాయం లేకుండానే యుద్ధంలో విజయం గాంచగలమని బ్రిటిషుప్రభుత్వంవారు తలుస్తున్నారనీ ఫెర్రిసుగారు చెప్పిరి.

భారతీయ విశ్వవిద్యాలయముల పంచవర్ష సమావేశం

హైదరాబాదు, అక్టోబరు 15:- భారతీయ విశ్వవిద్యాలయముల పంచవర్ష సమావేశం రాబోవు డిశంబరు 15, 16, 17 తేదీలందు, సర్. ఎస్. రాధాకృష్ణన్ గారి అధ్యక్షతన జరుగును. ఈ మహాసభకు ముందు అంతర్విశ్వవిద్యాలయ బోర్డుసభ డిశంబరు 10 నుండి 14 వరకు జరుగును.

న్యూఢిల్లీ, అక్టోబరు 16:- శ్రీ మహేంద్రలాలుగారు స్టేటుకౌన్సిలు సభ్యునుగా నామినేటు చేయబడిరి. షెడ్యూలు జాతివారిని నామినేటు చేయుట ఇదియే మొదటి పర్యాయము.

భారతదేశక్షామము

పంపకం సరిగా లేనందువల్లనే క్లిష్టస్థితి ఏర్పడినది

అమెరిగారి సమీక్ష

బర్మింగ్‌హాం, అక్టోబరు 15:— భారత కార్యదర్శి ఎమెరీగారు ఇవాళ రాత్రి ఇక్కడ మాట్లాడుతూ ఇలా చెప్పారు:— భారతదేశ పరిస్థితిని ఆత్రంతో కనిపెడుతున్నాం. ఈసాలు ఆఖరుకు క్లిష్టస్థితి పోకపోతేనే బాగుపడేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తాం. భారతమహాఖండంలో బెంగాల్‌లోనూ, ఇతరజిల్లాలలోనూ వచ్చిన క్షామమే కొన్ని నెలలుగా మన నందరిని కలతపెడుతోంది. శత్రు ఆక్రమిత ప్రాంతాల్లో దేశాలకు దేశాలు తిండిలేక మలమల మాడటం ఇంతవరకు వింటున్నాం. ఇప్పుడో మన పతాకం క్రింద నే మనసామ్రాజ్యంలో రెండవనగరంలోనే జనం ఆకలితో చచ్చిపోతూంటే కండ్లార చూడవలసి రావటం మనకెంతైనను గూరుస్తోందో చెప్ప నవసరంలేదు

భారతదేశములో అధికసంఖ్యాకులు తమకు గల చిన్న చిన్న భూములపై వచ్చే ఆదాయంపైనే ఆధారపడి ఉంటారు. మనకు పూర్వము అక్కడ క్షామము పరిపాటి అయిపోయింది. మన పరిపాలన వచ్చాక క్షామాన్ని అపగలుగుతూ వచ్చాం. అయితే 1931 నుంచి పదేండ్లలో 5 కోట్ల జనాభా పెరిగిపోయింది. ఇంతవరకూ చాలీ చాలని కూడుతోవున్న వాళ్లకు సైతము ఈ జీవాలన్నీ ఆ భూమిపైనే బ్రతకాల్సివచ్చింది. పరిశ్రమలను, నీటి వనరు సౌకర్యాలు మనం ఎంత హెచ్చించ చూచినా క్షామాన్ని ఆపలు రాకుండా చెయ్యలేక పోయాం. అసలు రంగం అది. దానికి తోడు యుద్ధము దాపరించింది. స్వపరిపాలన మివ్వటంతో ఆదివరకుండే ఏకీభావం విచ్ఛిన్నమైంది.

ధరలువెరుగుటకు కారణము

యుద్ధప్రయత్నాలలో భారతీయ సేనలు చేసిన సేవను ప్రశంసించినమీదట అమెరీగారు భారతదేశ స్థితిగతులనుగురించి యిట్లు ప్రసంగించిరి. దేశీయరంగములో భారతీయ పారిశ్రామిక కేంద్రములన్నియు ఇప్పుడు ప్రజలు వాడుకొనే మామూలువస్తువులు మాని వేసి మిలిటరిసామగ్రిని తయారుచేయుటకే పాటుపడుచున్నవి. యుద్ధపుఉద్యోగాలకు ఎక్కువ జీతాలు ఇచ్చుచుండుటవల్లను, మామూలు వాడుకసామగ్రి తక్కువయి పోవుటవల్లను దేశమంతట ధరలు పెరిగిపోయెను. బర్మా నుండి బియ్యపుదిగుమతి లేకపోవుటవల్లను బెంగాలు సింధురాష్ట్రాలలో పంటలుపరిగాపండకపోవుటవల్లను, విపరీతమైన వరదలు తుపానులవల్లను ఆహారపదార్థాల ధరలు మరింత పెరిగిపోవుటకు కారణమయ్యెను. ఆహారపదార్థాల ధరలు పెరిగిపోవుటవల్లనే వ్యవసాయదారు కూడ తన పంటలో అధికభాగమును గూడ బెట్టుకొని నిలువచేయుటకు పూనుకొనుచున్నాడు. తన అప్పులు, అప్పులు తీర్చుకొనుటకు తనపంటలో కొద్దిభాగమున అమ్మినంతనే అతనికి సరిపోవుచున్నది. కుండెట్లుండునో అని అతడు మిగిలిన దానినంతను నిలువచేయుచున్నాడు. ధరలింకన పెరిగిపోవునేమో, అట్లయినచో ఇంకనులాభములు సంపాదింపవచ్చును గదా అని వర్తకులు కూడ ఆహారపదార్థాలను విపరీతముగా నిలువచేయుచున్నారు. ఈ పరిస్థితు లన్నిటికిని ఫలితముగా దేశమం దంతట, గ్రామాలలోను, పట్టణాలలోనుకూడ ముఖ్యకేంద్రాలయందు ఆహారపదార్థాల ధరఫరా తగ్గిపోయినది. ఈ క్లిష్టపరిస్థితులను కేంద్రప్రభుత్వమువారు సింగపూరు బర్మాలు పతనమయినవెంటనే గ్రహింపగలిగిరి. అవి పడిపోగానే ఇక బర్మానుండి బియ్యపుదిగుమతులు ఉండవనియు, ఆస్ట్రేలియానుండి గోధుమలువచ్చుటదుర్లభమనియువారానాడే గ్రహించిరి. అయినను భారతదేశపు ఆహార విషయములందు ఈ దిగుమతుం ఎక్కువ ప్రాధాన్యమునుకూడ ఎప్పుడును వహించినది లేదు. ఈ దిగుమతులు పోయినందువల్ల మొత్తము సరఫరాలో తగ్గిపోయినది. 4% మాత్రమే.

పంపకము సరిగాలేదు

కాగా, ఈవిపరీత పరిస్థితి కంతటికిని కారణము ఆహారపదార్థాల పంపకము సరిగా లేకపోవుటయే. ఆ పక్రమ విభజనకే భారత ప్రభుత్వమువారు గత 18 మాసములుగా పాటుపడుచున్నారు.

ఈ లోగా ఇక్కడ మన కర్తవ్యమేమి? ఈ ప్రమాద పరిస్థితులను నివారించుటకు మనమేమి చేయుచున్నాము? మన మేవిధముగా ఈ విషయములో సహాయము చేయగలము? కేంద్రప్రభుత్వమునకును, రాష్ట్రీయ ప్రభుత్వములకును ఎన్ని అధికారాలు ఇచ్చియున్నప్పటికిని భారతదేశపు క్షేమ శ్రేయస్సుల విషయములో పార్లమెంటువారికిని, ఇక్కడ ప్రభుత్వమువారికిని ముఖ్యమైన బాధ్యత ఉండనే ఉన్నది.

ఇంతేకాదు. చట్టప్రకారమైన ఆబాధ్యత ఎట్లున్నను బ్రిటిషు కామన్వెల్తులోని ప్రతి భాగస్వామియు తదితరులను గురించిన నైతిక బాధ్యతను విధిగా కలిగియేయున్నాడు. ముఖ్యముగా ఇప్పటిపరిస్థితిలో భారతదేశమునకు మనకు శక్తియున్నంతవరకు సహాయముచేయుట మనవిధి. మన రాజ్యాంగము పట్ల అదేశపుధోరణి ఎట్లున్నను పరే యుద్ధప్రయత్నములకు అడ్డురాకుండ వీలయినంతమట్టుకు ఈ ఉభయబాధ్యతలను మేము పూర్తిగా మనసులో పెట్టుకొనియె నడచుకొనుచున్నాము.

ఆహారసప్లయి సరఫరా సమస్యలు

ఢిల్లీలో సమాలోచనలు

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 14:— ఇప్పుడు జరుగుచున్న ఆహారసభ ముఖ్యముగా గ్రెగరీ నివేదికలోని శాశ్వత యేర్పాట్లను గూర్చి ఆలోచింపవలసి యున్నను ప్రస్తుత స్థితిగతులనున్, రాబోవు రెండు మాసముల స్థితిగతులనున ప్రతిపక్షులు ప్రాముఖ్య మొసంగుచున్నారు. 'మనము నేకరింపగల ఆహార పదార్థములు నన్నిటిని ప్రజల కందజేయుటకు సర్వప్రయత్నములు గావింపవలెను' అని నిన్న సభలో శ్రీవాస్తవగారు చెప్పిన మాటలకు విశేష ప్రాముఖ్య మొసంగబడుచున్నది. ఆహార ధాన్యములను తాకట్టుపెట్టుకొని ఋణము లివ్వరాదను ఉత్తరువు అమలులో నున్నప్పటికి బ్యాంకులలో తాకట్టుగా నున్న ధాన్యము యింకను విశేషముగా నున్నదని లాబీ సంభాషణలవలన తెలియుచున్నది. ఈ ధాన్యమును ప్రభుత్వమువారు స్తంభింపజేసి ధాన్యము కొరతగానున్న ప్రదేశములకు పంపవలెనని కొందరు ప్రతినిధులనుచున్నారు. కొన్ని రాష్ట్రములు చాలా ధాన్యమును నిలువచేసికొన్నవనియు, ఆ రాష్ట్రములలో అదనముగా నున్న ధాన్యమును కేంద్రప్రభుత్వమువారు పుచ్చుకొని కుస్థితియందున్న ప్రాంతముల కందజేయవలెనియు కొందరు సూచించుచున్నారు. భారత దేశమునకు ఆహార పదార్థములు సంపుటకు యెక్కువ నావలు ప్రత్యేకింపబడెనని ఆహారశాఖ సభ్యు డిదివరకే ప్రకటించియున్నాడు. ఇందువల్ల పంజాబులో విశేషముగా నున్న ధాన్యమును యెట్లు వినియోగింపవలెను సమస్య యేర్పడునని కొంద రనుచున్నారు. అదిగాక పంజాబు గోధుమలకంటె ఆస్ట్రేలియా గోధుమలు చవకగా నుండుటచే ప్రభుత్వమువారు పంజాబు గోధుమలను కొనక పోవచ్చును.

శాశ్వతమైన యేర్పాట్లు

శాశ్వతమైన యేర్పాట్ల సందర్భమున ప్రతినిధు లొక సూచన గావించుచున్నారు. లైసెన్సులు కల వర్తకులద్వారా ధాన్యమును సేకరించుటకు ప్రభుత్వము వారికి గుత్తముండవలెనని వారనుచున్నారు. ఇట్లు చేయుచో ప్రభుత్వమువారివద్ద లైసెన్సు పుచ్చుకొన్న వర్తకునికి తప్ప రైతులు మరెవ్వరికిని ధాన్యము అమ్మ వీలుండదు. సభ సమాప్తమగు లోపుగా అనగా 18 తేదీలోపుగా సభవారి నిర్ణయము ప్రకటింపబడును. ఇందుకై గవర్నరు జనరలు కార్యవర్గ ప్రత్యేకసమావేశము జరుగునని తెలియుచున్నది. శాశ్వతమైన యేర్పాట్లతోబాటు ప్రస్తుత స్థితి పరిష్కరించుట కవసరమగు యేర్పాట్ల విషయమై గూడ ప్రకటన జరుగవచ్చును. గ్రెగరీ నివేదికపై నేడు సభలో వాదోపవాదములు ప్రారంభమయ్యెను.

ధరల కంట్రోలుగూర్చి నిర్ణయం

ధరల కంట్రోలును గురించి ఆహారధాన్యాల పాలిసీ సంఘంవారు చేసిన శిఫార్సులను ఆహారసభవారు నేడు చర్చించారు. పై సంఘంవారి శిఫార్సు ప్రకారం ఆహారధాన్యముల వెలలను శాసనపూర్వకముగ కంట్రోలు చేయవలెనని నిర్ణయమునకు వచ్చిరి. అఖిల భారతమునకు ధరలకంట్రోలు విధానం ప్రవేశపెట్టు పద్ధతిని పంజాబు ప్రతినిధులు తీవ్రంగా ఆక్షేపించారు.

రామెల్ సేనానికి యుగోస్లోవియా సైన్యాధిపత్యం

లండన్, అక్టోబరు 15:— యుగోస్లోవు గెరిల్లాలపట్ల యుద్ధచర్యల సర్వసేనాధిపత్యమును సీల్డుమార్షలు రామెల్ గారు స్వీకరించినట్లు జర్మను రేడియో యీ రాత్రి దెలిపెను. ఈ యుద్ధచర్యలను జనరలు క్రాస్ గారు నడుపుతున్నారు.

నిలవలు, లాభాల నిరోధం

భారత ప్రభుత్వపు ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, అక్టోబరు 15:— ఒక పరిమితిని మించి ఉత్పత్తిదారుడు వర్తకుడు హెచ్చు నిల్వచెయ్యకుండానూ, అమితలాభాలు తియ్యకుండానూ, ఒక ఆర్డినెన్సు భారతప్రభుత్వం ప్రకటించింది. వ్యక్తి అయినట్లయితే తనకు, తన కుటుంబానికి సహేతుకంగా ఎంతైతే కావాలో అంతకు మించి నిల్వచెయ్యటాన్ని నిరోధించటానికి కూడా సదరు ఆర్డినెన్సు సంకల్పించబడినది. మామూలు వర్తకసంప్రదాయాలకు లోబడి సమతి ధరకుగాని, ఉత్పత్తి ధరకుగాని 20% మించి అమ్మరాదని ఆర్డినెన్సు చెబుతోంది.

సర్ అజీజులా హాక్‌గారి వివరణ

పత్రికా ప్రతినిధుల సమావేశంలో వాణిజ్యసభ్యుడు సర్ అజీజుల్ హాక్‌గారు పై ఆర్డినెన్సును వివరిస్తూ ఇల్లా చెప్పారు. ఆర్డినెన్సు ఆహార పదార్థాలకుతప్ప, టెక్స్‌టైల్స్ మున్నగు కంట్రోలులోవుండే ఇతర పదార్థాలన్నిటికి వర్తిస్తుంది. మనహాయించవస్తువులన్నిటి కంట్రోలుకు ప్రత్యేకించబడిన వస్తువులపై కంట్రోలు మరింత సక్రమముగ జరుగుటకు ఇది సంకల్పించబడినది ఇంతవరకు కంట్రోలులో లేనివాటికి మినహాయించబడిన వాటికిగాని ధరనిర్ణయించుటకుగాని సరుకుకు పరిమితి నేర్పరచుటగాని క్రయ పరిమితిని నిర్ణయించు అధికారము గైకొనుటయైనది. క్రయమున కుద్దేశించబడిన వస్తువులపై ధరలు వేయవలెను. నిబంధనల నుల్లంఘించిన వారికి 5 ఏండ్లు జైదు వరకూగాని జరిమానానుగాని లేక రెండు గాని విధించవచ్చును. ఇంత హెచ్చు శిక్ష పెట్టినదే స్వల్పలాభములు తీయు చిన్న వర్తకులనగాక పెద్ద మొత్తములుగా లాభములు తీయు వారికి శాస్తిచేసి బుద్ధిని గరపుటకే.'

ఇండియా ప్రభుత్వంవారి క్రొత్త ఋణము

25 కోట్లు - 3 వడ్డీ

న్యూఢిల్లీ, అక్టోబరు 15:— ఇండియా ప్రభుత్వమువారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

స్టర్లింగు ఋణములను తీర్చుటకు శాశ్వతరీతిగా కొన్ని బాకీలు చేయవలసివచ్చెను. ఈ బాకీలను తీర్చుటకు యింకను తొడ్పడు నుద్దేశ్యముతో ఇండియా ప్రభుత్వము వారు 25 కోట్లరూపాయలు ఋణముచేయ నిశ్చయించిరి. దీనికి 100 కి 3 రూపాయలు వడ్డీ ఈ ఋణము 98 రూపాయలకు జారీచేయబడును. 1966 సంll మునకు పూర్వము కాకుండా, 1968 సంll అనంతరము కాకుండ ఈ ఋణము తీర్చివేయబడును. ఈనెల 22 తేదీ నుండి 26 తేదీవరకు యిందుకు చందాలు పుచ్చుకొనబడును. ప్రారంభ దినమునాడే అవసరమైనదానికంటె యెక్కువ ధనము లభించుచో చందాదారు లిచ్చు మొత్తములలో కొంతభాగమే స్వీకరింపబడును. వడ్డీ ఏప్రిల్ 1 తేదీన, అక్టోబరు 1 తేదీన చెల్లింపబడును. ఈ ఋణము రాబడి పన్నుకు, సర్ ఛార్జికి లోనైయుండును. 1944 సంll మార్చి 31 తేదీతో సంతమగు ఆర్థిక సంవత్సరమునకు పూర్తిగా వడ్డీ చెల్లింపబడుచుండుటచే ఇన్యూధరతోపాటు చందాదారులు అక్టోబరు 1 తేదీనుండి 21 తేదీ వరకు అగు వడ్డీ 100 కి 2 అణాలు చెల్లింపవలసియుండును. బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, కాన్పూరు, మద్రాసురిజర్వుబ్యాంకు కార్యాలయములలోను, ఇతర స్థలములలో ఇంపీరియల్ బ్యాంకు శాఖలలోను, ప్రభుత్వ ట్రెజరీలలోను చందాలు గైకొనబడును.

తగా. ఆ. సైనికాధికారవర్గ నియామకాలు

లండన్, అక్టోబరు 15:— ఈ క్రింది నియామకములు గావింపబడినట్లు ప్రకటింపబడుచున్నది:—

ఆసియా ఆగ్నేయ యుద్ధరంగము సర్వసేనాధిపతి సైనికవర్గానికి ప్రధానాధ్యక్షుడుగా లెఫ్ జనరలు సర్. హెన్రీ పౌనాల్‌గారు నియమింపబడిరి. అమెరికా సైనికోద్యోగి మేజరు జనరలు ఏ. సి. వెడెమ్యెర్‌గారు ఉపప్రధానసైనికోద్యోగిగా నియమింపబడిరి ఈముఖ్య నియామకములను సర్వసేనాధిపతి యగు లూయిమౌంటుబాడెన్ ప్రభువుగారు తాము ఉద్యోగం స్వీకరించిన తరువాత గావించిరి.

కీవ్ వెలుపలి ప్రాకారాల ఆక్రమణ

క్రైమియాలో జర్మనుసేనల క్లిష్టస్థితి

మాస్కో, అక్టోబరు 15:— కీవ్ నగర వెలుపలి ప్రాకారాలు సోవియటు సేనల వశమైనవని అమెరికా రేడియో ప్రకటించెను.

కీవు పరిసరాలలో ప్రచండమగు రష్యన్ వేగమును తగ్గించుటకు జర్మను సేనానులు, శౌర్య పరాక్రమములకు ప్రసిద్ధికెక్కిన అనేక సైనికదళముల రంగములోనికి కుప్పించుచున్నారు. కాని ఆ సేనలన్నియు రష్యన్ సవాహాములెదుట నిలువలేక కూలుచున్నవి. రంగమంతయు కుప్పతెప్పలుగ చెల్లాచెదరుగ పడియున్న జర్మనుసేనల శవములచే భయంకరముగ నున్నది.

జవరోషి భాళీ

కీవునకు దక్షిణముగ డినీపరుమలుపున నున్న జవరోషిపట్టణమును గురువారము రాత్రి భాళీచేసితిమని జర్మనులు ప్రకటించిరి. రష్యనుసేనలు జవరోషి నాక్రమించి, క్షిణముగను పడమరగను పురోగమించి, కాల ప్రాంతములలో డినీపరునదిని దాటినవని సోవియటు అధికారులు దెలుపుచున్నారు.

మెలిటోపోలు పట్టణవీధులం దింకను ఉభయపక్షములకును పోరాటములు దారుణముగ సాగుచున్నవి.

జుపరోషీ పట్టణము రష్యను స్వాధీనమగుటతో, సెబాస్టపూల్ (క్రైమియా) నుండి కీవునకును యూక్రేనియాకును పోవు రైలుమార్గము సోవియటుసేనల హస్తగతమైనది. జర్మనులు క్రైమియాను ఖాళీచేసి అచటనున్న తమ సేనలను ఖాళీచేసి పరిస్థితులు విషమించి మించిపోకపూర్వం, పెరికోపునుండా యూక్రేనియాలోనికి ఉపసంహరించుకొనవలెను. అటులగాక, ఏమాత్రమాలసించినను ఉపసంహరించుకొనుటకు వీలులేక స్టాలిన్‌గాడులోవలెనే క్రైమియాలోగూడ జర్మనులు తమ సేనలనన్నిటిని పూర్తిగ గోల్పోవలసివచ్చును. పెరికోపుమార్గమును బంధించుటకు రష్యనులు బ్రహ్మాండమగు సైనిక సన్నాహములను గావించుచున్నారు. అవి పూర్తియైనతోడనే పెరికోపుపైకి చొచ్చుకొనిపోయి ఆమార్గమును బంధించెదరు.

ఆకాశయానానికి స్వేచ్ఛామార్గాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 14:— వైమానిక మార్గాలను గూర్చి చర్చించటానికి వచ్చేనెల లండనులో లాంఛనంగా సామ్రాజ్యదేశాల సభ జరుగుతుంది. 1944 లో అసలు సమావేశం జరుగుతుంది. అంతర్జాతీయ వైమానిక సంప్రదాయాలు ఆకాశయానానికి స్వేచ్ఛామార్గాలుండవలసిన ఆవశ్యకతను చర్చిస్తారు. మార్గాల అభివృద్ధి, ప్రయాణీలకు సౌకర్యాలు, రేట్ల నిర్ణయాలలో ఆయా దేశాలకు స్వాతంత్ర్యం వుంటుంది. భారత ప్రతినిధిగా సర్ ఫ్రెడరిక్ టిమ్మాగారు వెడతారు.

యుద్ధానంతర పునర్నిర్మాణము

ప్రభుత్వపద్ధతుల విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబరు 15:- యుద్ధానంతర పునర్నిర్మాణము విషయమై కేంద్ర ప్రభుత్వమువా రవలంబించుచున్న పద్ధతులను యిచ్చటి అనధికారవర్గములవారు విమర్శించుచున్నారు.

"యుద్ధానంతరము స్థితిగతు లెట్లుండునో తెలియదు అప్పుడు పరిపాలనాధికారములో నెవ్వరుండురో తెలియదు. ఇట్టి సందర్భములో ముందేర్పడగల ప్రభుత్వములను బంధించు పునర్నిర్మాణ ప్రణాళికలను ప్రస్తుత ప్రభుత్వము తయారుచేయుట సమంజసము కాదు" అని యిటీవల ప్రధాని చర్చిలుగారు చెప్పియుండిరి. ముందేర్పడు ప్రభుత్వమును బంధించుటకు దర్పులు అంతటివాడు విముఖుడై యున్నప్పుడు ముందేర్పడగల ఇండియా ప్రభుత్వమును బంధించు ప్రణాళికలను తయారు చేయుటకు ప్రస్తుత ఇండియా ప్రభుత్వమునకు అసలే యోగ్యత లేదని విమర్శకు లనుచున్నారు. యుద్ధానంతర మేర్పడగల భారతరాజ్యాంగ విధాన మెట్టిదిగానుండునో, అది యూనిటరీ ప్రభుత్వముగా నుండునో లేక ఫెడరల్ ప్రభుత్వముగా నుండునో నెవ్వరికిని తెలియదు. పాకిస్థాను సమస్య నెట్లు పరిష్కారము చేయబడునో తెలియదు. ముందు భారతదేశములో యే రాజకీయ పక్షమువారు అధికారమునందుందురో, యుద్ధానంతరసమస్యల విషయమై వారి వైఖరి యెట్టిదిగా నుండునో తెలియదు. ప్రస్తుత ప్రభుత్వము వారు తయారు చేసిన విధానమును వారు బుట్టదాఖలు చేయవచ్చునని ఒక విమర్శకుడు చెప్పెను.

రెండవది, యుద్ధానంతరి పునర్నిర్మాణ మంతయు లండనులో మనకుగల స్టర్లింగు నిలువలపై నాధారపడియుండును. ఆ నిలువలెంతో యిప్పటికి గూడ యెవ్వరికి తెలియదు. యుద్ధము ముగియు లోపుగానే అవి ఖర్చయి పోవచ్చును. ఇండో-బ్రిటిషు ఆర్థిక ఒప్పందికి మూలకముగా యేర్పడిన పరివర్తనలు యిట్టి ఊహను, అనగా నిలువలన్నియు తుడిచిపెట్టుకొని పోవునను ఊహను అవకాశ మొసంగుచున్నవి, అని విమర్శకు లనుచున్నారు.

వాషింగ్టను, అక్టోబరు 15:— యూదుల వార్తా పత్రికలను అర్జంటినా ప్రభుత్వము అణచివేయుటను రూజువెల్టు అధ్యక్షుడు పత్రికా ప్రతినిధుల సభలో ఖండించి ఆచార్య నాజీలచర్యను పోలియున్నదనిరి. ఈ అభిప్రాయం అర్జంటినా ప్రభుత్వానికి తెలుపబడెనా యనే ప్రశ్నకు ప్రత్యుత్తరముగా తన భావం త్వరలో తెలియజేయబడునని చెప్పిరి. అర్జంటినా ప్రభుత్వం అక్షదేశాల సంబంధం త్రెంచుకొనుటకు ఆలోచిస్తున్నదనే వదంతుల గూర్చి తనకేమీ సూచారం తెలియదని రూజువెల్టుగారు వెల్లడించిరి.

ప్రకటన

త్రోటవర్తి బాలయ్య గురవయ్య & కంపెని, లక్ష్మీచెన్నకేశవ రైస్ మిల్.

నందివెలుగు. (గుంటూరు డిస్ట్రిక్టు) ఇందుమూలముగా తెలియజేయునది యేమనగా:-

మా మిల్లులో భాగస్థుడైన బొంతల చెన్నయ్యగారి కుమారుడు సత్యనారాయణగారు, ఆయనతాలూకు రు 0-1-0 వాటాను హక్కు విక్రయించుటకు ఖరారుపడిది 4-8-1943 తేదీ గల విక్రయ కంట్రాక్టు వ్రాయించి యిచ్చియున్నారు. బొంతల సత్యనారాయణగారు, తన వాటాను విక్రయించుటకు ఖరారుపడి వ్రాయించియిచ్చిన విక్రయ కంట్రాక్టును మరుసుపరచి యితరులకు లాలూచీగాను, ప్రతిఫల శూన్యముగాను, లోగడ తారీఖులతో అన్యాక్రాంతములు చేయుటకు ప్రయత్నించుచున్నట్లు మాకు తెలియవచ్చినది. బొంతల సత్యనారాయణగారు మా పేరటికి వ్రాయించి యిచ్చిన కాంట్రాక్టుకు నేలకు భిన్నముగా యెట్టి అన్యాక్రాంతములు, తనఖాలు, మార్పులు చేసినప్పటికిని అవి మమ్ములను యే విధముగాను బాధించవని, మా విక్రయ కంట్రాక్టు చెల్లవలసియున్నదని యిందుమూలముగా తెలియజేయడమైనది.

నందివెలుగు. 12-10-1943. } ఇట్లు, భాగస్థుడు మాలెపాటి చితంబరం వ్రాలు.

సౌత్ ఇండియా

కో-ఆపరేటివ్ ఇన్సురెన్సు సొసైటీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు : మద్రాసు.

ఆఫరులు

పాలసీదారులకు శాంతి, వారి ఆదాయానికి పూచీ.

ప్రతినిధులకు అభ్యుదయకరమైన స్వతంత్ర జీవనమునకు మంచి అవకాశం.

అందరి అవసరాలకు, వీలులకు సరిపోవు పాలసీలు కలవు.

వివరములకు వ్రాసి తెలిసికొనగోరెదము.

మరొక జయప్రదమైన సంవత్సరం

1942 సంవత్సరములో

క్రొత్త వ్యాపారం

రూ. 9,50,00,000 లకు మించినది

ఇండియాలో గొప్పదియు, బలిష్ఠమైనదియు నగు ఈ జీవిత భీమాసంస్థ గావించుచున్న

సేవ, రక్షణలయందు గల ప్రజావిశ్వాసము, ఆదరణాభివృద్ధికి యిదే నిదర్శనము

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అస్యూరెన్సు కం॥ లిమిటెడ్.

ఇండియాలో స్థాపితము. 1874. హెడ్డాఫీసు : బొంబాయి.

బ్రాంచి ఆఫీసులు:-ఓరియంటల్ బిల్డింగ్సు, ఆర్మీరియన్ వీధి. జి.టి. మద్రాసు "గ్రేస్ విల్లా", స్టేషన్ రోడ్డు, గుంటూరు.

ఇండియా గవర్నమెంటు

1966 - 68 సంll వు 3% ఫండింగ్‌లోను

దాదాపు 25 కోట్ల రూపాయలవరకు.

1943 అక్టోబరు 22 తేదీ ప్రారంభింపబడి 1943 అక్టోబరు 26 తేదీనగాని నోటీసు లేకుండ అంతకు ముందుగాగాని ముగింపబడును.

ఋణపత్రములు జారీచేయు ఖరీదు రు 100 కు రు 98% (నామినల్)

చందాలు నగదుపూర్వముగాగాని చెక్కులద్వారాగాని అంగీకరింపబడును.

దరఖాస్తులు బొంబాయి, కలకత్తా, కాన్‌పూరు, ఢిల్లీ, మద్రాసులందలి రిజర్వుబ్యాంక్ ఆఫ్ యిండియా ఆఫీసులలోనున్ను, ఇతర స్థలములలో యింపీరియల్ బ్యాంక్ ఆఫ్ యిండియా బ్రాంచీలలోను గవర్నమెంటు ట్రెజరీలన్నిటిలోను తీసుకొనబడును.

పూర్తి వివరములు పైన తెలిపిన యే ఆఫీసులనుండియైనను, బ్రాంచీలు ట్రెజరీలనుండియైనను తెలిసికొనవచ్చును.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

"ఇండియాలో గొప్ప భారతీయ జాయింటు స్టాక్ బ్యాంకు" (స్థాపితము:—1911 డిశెంబరు)

అనుమతింపబడిన మూలధనం	రు 3,50,00,000	చెల్లించిన మూలధనం	రు 1,68,13,200
చందాచేసిన మూలధనం	రు 3,36,26,400	రిజర్వు నిధి మరియు ఇతర నిధులు	రు 1,48,32,000

తి 30-6-43 వరకు డిపాజిట్లు మొత్తం రూ. 72,27,68,300

హెడ్డాఫీసు: మహాత్మగాంధీరోడ్డు, ఫోర్టు, బొంబాయి.

ఇండియాలో అంతటా 180 బ్రాంచీలు, నేజెంటులు గలవు. మానేజింగు డైరక్టరు: హెచ్.సి. ఖన్నా, బి. ఏ.

దక్షిణ యిండియాలోని బ్రాంచీలు:—ఆకోవ, అల్లెప్పి, బెంగుళూరు, బెజవాడ, కాలికట్, కోయంబత్తూరు, డోన (బ్రోణావలం), ఎర్నాకులం, గుంటకల్, కోయిల్‌పట్టి, కర్నూలు, మద్రాసు, మధుర, నంద్యాల, నాలికట్, పాల్‌ఘాట్, సేలం, తిరుప్పూరు, త్రివేరు, తూత్తుకుడి, ఉదమలపేట, విరుధునగర్, తిరువల్వేలి, వనపర్తి, యిరోడు.

లండన్ ఏజెంట్లు:—మెసర్సు. బార్‌క్లేస్ బ్యాంక్ లిమిటెడ్, మెసర్సు. మిడ్‌లాండ్ బ్యాంక్ లిమిటెడ్.

న్యూయార్కు ఏజంట్లు:—ది గ్యారంటీ ట్రస్టు కంపనీ ఆఫ్ న్యూయార్కు.

అన్నివిధములగు బ్యాంకు వ్యాపారములు చేయబడును. మరియులమ్రాని తెలిసికొనుడు.



వివరములకు:—నహల్‌చంద్ లాలూచంద్,

భారియా బిల్డింగు, — సాదర్ బజారు

పైదోనీ, బొంబాయి. — ఢిల్లీ.

NOW AVAILABLE

FORD TRUCKS



FORD MOTOR COMPANY OF INDIA LIMITED

BOMBAY · CALCUTTA · MADRAS

దాక్షిణాత్యుల హస్తగతమైన మన కృతిరాజముల

నేకరించి అలవరచుకొనుట ఆంధ్రుల ధర్మము

కాకినాడ గాయకసభలో శ్రీ వెంకటస్వామినాయుడుగారి ప్రసంగము

కాకినాడలో దసరాఉత్సవముల సందర్భమున సరస్వతి గానసభవారు సమాజేశ పరచిన గాయకసభకు అధ్యక్షత వహించిన శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడుగారొసగిన అధ్యక్షోపన్యాసమునందలి ముఖ్య భాగాలీ క్రింద ప్రకటింప బడినవి:—

వేదకాలమునుండి వచ్చుచున్నట్టియు, నడమ ధరతుడు, శార్ఙ్గదేవులవల్ల విస్తరింపబడి యింకనూ గోవింద దీక్షితులు, వేంకటముఖి ప్రభృతుల వల్ల నానేకమగు పల్లవము, కట్టుబాట్లను పొంది ప్రపంచమున నానేక దేశముల సంగీతముకన్న మిన్నయని పించుకొన్న యీ పవిత్రకర్నాటక సంగీతము గూర్చి యిప్పుడు నేనేమి చెప్పినను వ్యర్థ చర్వణమగును.

ఉత్తమ గాయకులు వాదకులు

మన దేశమున పరికింపనెందరు ఉత్తమ శ్రేణికి జెందిన గాయకులుగాని, వాదకులుగాని యుందురను ప్రశ్నకు మనము తిగినంతమంది యుందురా యను సందేహపూర్వక సమాధానమువచ్చుచున్నందుకు చింతించవలసియున్నది. ఇందులకేమి కారణమై యుండునాయని యూహించిన, యాంధ్ర గాయకుల యాత్మసంతృప్తియనియు కొంతవర కార్థికకారణములుకూడ యుండవచ్చునని యీ వాకు తోచుచున్నది. మనవారిలో నేకమందికి యాత్మసంతుష్టివల్లనే వృద్ధికి జనదన్నట తటస్థించుచున్నది. ఏ గాయకుడయినను, వాదకుడయినను జీవితాంతమువరకు తానొక విద్యార్థియేయనియు, తాను గ్రహింపవలసిన విజ్ఞానమెంతయో గలదనియు నమ్మి కర్నాటక గానమయిన నేమి, హిందుస్థానీ గానమయిన నేమి సమర్థులగు విని, యందలి యుత్కృష్టతను నేకరించిన తాను గమ్యస్థానము ఎంతవరకు చేరునో అంతవరకు చేరగలడని నమ్మకము. అదియును నిర్మలమయిన మనస్సుతో జేయవలెను. మరియు మనవారు లక్ష్యలక్షణములతో సంపూర్ణజ్ఞానమలవర్చుకొని యుత్తమ గాయక శ్రేణికి జెందినవారుగ పరిగణింపబడుటకు ప్రయత్నించెదరని నా యాశయము.

ఆంధ్రులకు రేడియో స్టేషను

కర్నాటక సంగీతమున మన యాంధ్రుల యభివృద్ధికి తోడ్పడు కొన్ని ముఖ్యావసరములు నిదయమని సూచించుచున్నాను. తమ దేశమందు చెన్నపురి, తిరుచినాపల్లి, తిరువాన్కూరు, యింకను మైసూరునందును మొత్తము నాలుగు రేడియోస్టేషను లుండునవారెంతయాందోళన పల్చినను యాంధ్ర దేశమున కొక్క రేడియోస్టేషను ప్రసాదింపబడకుండుటకు మనమెంతయు చింతింపవలయును. ఇట్టి రేడియోస్టేషనులు గాయకులకు రేడియో శ్రోతలకు నెంతయోత్సాహకరమై కాలక్రమేణ ఎంతవృద్ధికి కారణమగునో సభవారెఱుగనిదిగాదు. అందుచే యిట్టి యాందోళనమును మనము కృతి కృత్యులమయ్యెదు దరకసాగించుచు రావలెనియే నా యభిప్రాయము.

కృతుల సేకరణ

గత కొన్నేండ్లుగ దక్షిణమున తెలుగు కృతులను దాక్షిణాత్యుల కచేరీలలో పాడబడుచు నరికట్టనుద్దేశించి యందుకుతగిన ప్రచారమును ప్రయత్నమును కొందరు సాగించుచున్న విషయము మనమందరము నతిగినదే. దీనికి వారిపాట లేమైనా యుండగాక. ఈ సందర్భమున గాన కళాభిమానులగు మహారాజులయొక్కయు, జమీందారులను గనసంపన్నులయొక్కయు, యాంధ్రగాయక మనోజనులయొక్కయు సహకారమున హాయను నెంతయు నవసరమని తోచుచున్నది. మనవారొక సంఘముగ నేర్పడి యందుల సమర్థులను గాయకులను దక్షిణమున కనిపి, శ్రీ త్యాగరాజాది మహనీయ గాన్ధర్వకారుల తెలుగు కృతులను హస్తగతమునరించుకొన్న వారినొద్ద స్వీకరించి, సంప్రదాయానుసారముగను, శుద్ధముగను, భావయుక్త తాళములతోను, గమక శుద్ధముగ నను స్వరపరచికొని, యట్టి కృతిరాజములను మన యాంధ్రుల కర్పింపజేయుం బాగ్యత మనవారిపైనే యున్నది. అట్టి యమూల్యమగు కృతిరాజముల నాంధ్రుల పాత్రగ తలంచి మనవారికి వాని నర్పించెడు బాగ్యతయు హస్తగత మొనర్చుకొన్న దాక్షిణాత్యులపైనున్నది. మఱియు, ధనసహాయముచే దాక్షిణాత్యులలో నగ్రగణ్యులను గాయకులను మన దేశమునకు రప్పించి వారివలన మన వారింతవరకు సంగ్రహింపజాలని కృతిరాజములనలవర్చుకొనుటకును, యట్టి గానిని సంప్రదాయముగ స్వరపరచి మన యాంధ్రగాయకులకును, విద్యార్థులకును లభించునట్లు చేయ, పైని చేర్కొనిన ధనసంపన్నుల బాగ్యలేమైయున్నది. ఇది యెంతో యసామాన్యమైన పనియనియు, సులభసాధ్యము కాదయు నే నెరుగుదును. కాని యత్నకష్టములున్నను దాక్షిణాత్యులు హస్తగతమయిన కృతులు మనము సంగ్రహింపలేరియెడల వారు ప్రస్తుతము చేయు ప్రచార కారణమునను, వారి కట్టికృతుల యవసరము కూడ తొలగింపబడి తుదకవి పూర్తిగ నశించు పరిస్థితులేర్పడునేమో యను భయ ముదయించుచున్నది.

లేలికసంగీతము

ప్రస్తుతము మన దేశమున లేలిక సంగీతము వల్ల కల్గుచున్న యనర్థములను తెలుపుకొనుచున్నాను. లేలిక సంగీతము అనగా మన దేశమునందెల్లెడల వ్యాపించి యత్యధిక ప్రచారములో నున్న సినీమా సంగీతమనియు గ్రామఫోనుయందు కేవల సినీమా సంగీతము వినుకరించి పాడబడిన పాటలనియు, యిటులనే మరికొన్ని చవకరకపు పాటలనియు నా యభిప్రాయము. ఇట్టి లేలిక సంగీతమందే యభిరుచి కలిగి కేవల శాస్త్రీయమైనట్టియు, రసేశ వినికిడివలనగాని గ్రాహ్యముకానట్టియు ఉత్తమతరగతి సంగీతము ననుభవింపశక్తి లేనివారుమన కనాదిగ వచ్చుచున్నట్టియు, యీ నడుమ సినీమా గ్రామఫోనులవల్ల చాలభాగ మంతరించుచున్న జానపద గీతములనే చక్కని శైలితో మనవారు శ్రోతలకింపగు నూర్గము కూర్చుకొని, సంస్కరించి, తిరుగ ప్రచారములోనికి దెచ్చిన నెంతయో బాగుండునని దలంచుచున్నాను. సంగీతమున గొప్ప యనుకరణశక్తి యుండు టొక పూర్వ పుణ్యవిశేషమగు నల్లనేగాని సర్వసాధారణమని చెప్పలేను. కాని యట్టి ప్రతిభను మనవారిలో చాలమంది తెలుగుసినీమా సంగీతమందు సీదీపాటల ననుకరించి యందుల వర్ణమెట్టులనే తెలుగుపదముల పొదగి వాడుచున్నారు ఇట్టి యవస్థను బాల్పడుచున్న మన భాషకున్నోడుగతి పట్టుచున్నది. ఇట్టి యనుకరణమును వారివారి ప్రతిభాశక్తి ననుసరించి కర్నాటక సంగీత మందుగల పాటల ననుసరించిన కొంతవరకు మన యాంధ్రుల గొప్పతనము నెల్లడియగును. ఇందు కుదాహరణముగ కమిశ పిల్లుములను మనము చూచినచో యందలి పాటన్నియు కర్నాటక శయ్యను బోలియుండుటయు, రాగతాళ బద్ధములై యుండుటయు గలుగు. ఇటులనే మనవారును తెలుగుపిల్లుమందు పాటలవగూర్చిన నెంతయో యామోదము నొందగల్గుదురని నాకు దోచుచున్నది.

దాక్షిణాత్యుల హస్తగతమయిన కృతులు మనము సంగ్రహింపలేరియెడల వారు ప్రస్తుతము చేయు ప్రచార కారణమునను, వారి కట్టికృతుల యవసరము కూడ తొలగింపబడి తుదకవి పూర్తిగ నశించు పరిస్థితులేర్పడునేమో యను భయ ముదయించుచున్నది.

మదరాసు ధరలు

పేరుసెనగ

మద్రాసు, అక్టోబరు 15.—

(531 పౌ॥ లా॥ 1-కి ఎక్సు గోస్తాగిడ్డంగులు)		
గ్రోత్తరకం మెషిన్‌పప్పు		
,, ,, ,,	81-8-0	82-0-0
పేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి చెక్కరకం		స్టాకులేదు
ఎక్సుపెల్లర్ with sales tax		176-12-0
టెంకాయనూనె 38 పౌనులు గల డబ్బా 1-కి		స్టాకులేదు
ఆవాదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వ రకం		207-0-0

పంచదార

కొన్నూరు	43-15-3	46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, అక్టోబరు 16 — 1-0 x c

పవరను 1-కి (లోకు ధర)		56-4-[illegible]
పవరను 1-కి (చిల్లర ధర)		56 6 0
కాట్లా బంగారు (తులం)		83-12-[illegible]
గోల్డు మూసా తు 1-కి		83-0-0
సీమ వెండి తులము 100-కి (రెడి)		128 4 0
వెండి తులం 1-కి		1 6 0

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, అక్టోబరు 15:—

జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట) రు. అ. పై	
64/2 నిప్పాన్ చలవరకం	35-8-[illegible]
జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట) 150 (ఏ)	స్టాకులేదు
(150 నెం. 1) జోతి	,,
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు)	
జపాను రెయాన్ నూలు	,,
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	16-0-0
40 నెం. (5పౌ॥కట్ట) బూడిదరంగు	10-14-0
60 నెం (5పౌనులు) బూడిదరంగు	21-4-0
60 నెం (5 పౌనులు)	29-8-0
(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు	
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)	స్టాకులేదు
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	15-8-0
40 నెం కామధేను (10 పౌ)	21-6-0
40 నెం కొచిన్ (10 పౌను)	స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)	21-8-0
60 నెం కొతారి	స్టాకులేదు
60 నెం ధనలక్ష్మి (5 పౌ)	,,
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)	,,
80 నెం. పయనీరు (5 పౌనులు)	31-0-0
80 నెం.	30-0-0
100 నెం. పయనీరు ,,	45-0-0
,, ,, ఇతర రకాలు	48-0-[illegible]
28 నెం (10 పౌ)	18-14-0
30 నెం ,,	19-8-0
32 నెం ,,	20-6-0

ఆతంకనిగ్రహ మాత్రలు

సేవించి మీ యావసమును, నత్తువను, జీవశక్తిని కాపాడుకొనుడు. అర్ధశతాబ్దముకు మించి ప్రఖ్యాతిబడసిన ప్రశస్తమైన బలవర్ధకౌషధము.

32 మాత్రల డబ్బీ రూ. 1-0-0.

ఆతంకనిగ్రహ ఫార్మసీ

26, బ్రాడ్వే, మద్రాసు.

ఏజెంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, బెజవాడ. రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, ఏలూరు. ఆనంద ఫార్మసీ, మచిలీపట్టణము. ఆర్. వి. ఎస్. శర్మ, బుక్ సెల్లరు, రాజమండ్రి.

టి. సి. యస్. గోల్డ్ మెటల్ సిసిలోలకులు



జత 1-కి రు. 3/- 12 జతలవరకు. వి. పి. చార్జి 10 అ.

టి. సి. నాగలింగప్ప అండ్ కంపెని,

280, వాల్‌టాక్సురోడ్డు, పార్కుటౌన్, మదరాసు.

ఏజంట్లు:—శ్రీ వి. యస్. తిమ్మప్పశెట్టిగారు, గోపువారి బిల్డింగు, బెజవాడ.

పార్కర్ ఫౌంటెన్‌కలం ఉచితం.

రోజ్‌పైన్ (టానిక్) నరాలకు బలమునిచ్చు శ్రేష్టమైన టానిక్. స్వల్పకాలంలోనే 5 నుంచి 10 పౌ॥లవరకు తూకం హెచ్చించును. మీ ఆరోగ్యం 100 కి నూరు పాళ్లు వృద్ధిపొందును. వెల సీసా 1-కి రు. 3-8-0 పోస్టేజి ఉచితం. మీకు జీవశక్తి, జ్ఞాపకశక్తి శరీరబలము తగ్గినచో నిరాశచెందవద్దు. ఇదియే మంచి తరుణము. "రోజ్‌పైన్" అందరికి తెలిసేటట్లు చేయుటకు, ప్రతి పట్టణంలోను ముందుగా కొన్నవారిలో కొందరికి ఒక "పార్కర్" ఫౌంటెన్‌కలము యివ్వబడును. మీకు "పార్కర్" ఫౌంటెన్‌కలం ఉచితంగా పొందాలనుకుంటే "రోజ్‌పైన్" ఔషధానికి ఆర్డరును నేడే పంపుకొనండి. కంపెనీ నిబంధనల ననుసరించి మీకీ బహుమతిని పంపుదుము. జీవితంలో యిట్లాంటి అవకాశం కలగటం అరుదు. ఆర్డర్లు ఇంగ్లీషులోనే పంపుకొనుడు. 10 (2-79)

THE MANCHANDAY & CO.,

Ferozepore City (N. 1.)

మద్రాసు:—వి. పి. పార్సిలు తీసుకునే ముందు పార్సిలు మీదట్టి "మొదటి కొనుగోలుదారు" ("FIRST PURCHASER") అను రిమార్కు చూచుకొనుడు.



కత్తిపోట్లవలె నొప్పులు

ఏపని చేయుటకును అశక్తతను కలిగించి రాత్రిళ్లు నిద్రపట్టనీయక బాధించి కత్తిపోట్లవలె బాధను కలిగించు ఆ నొప్పులకు లిటిల్సు ఓరియంటల్ బామును వాడినంతనే మాయమగును.

తలనొప్పి, నడుమునొప్పి, చెవిపోటు, పండ్లపోటు, కీళ్లనొప్పులు మొదలైనవి, యీ దివ్యౌషధముతో నివారణ కాగలవు. ఈ ఔషధము అద్వితీయమైనది. ఒకమారుపయోగించిన ఎల్లకాలము ఉపయోగించుట కుత్సహించెదరు. No. 1

లిటిల్స్

ఓరియంటల్ బామ్

ప్రాణశుద్ధ

క్షీణించిన వీర్యశక్తిని పెంపొందించును. నరములకు పటుత్వమును కండపుష్టి నిచ్చును.

మెదడు పనిచేయువారికి ఆత్మమిత్రము.

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు

107 బ్రాడ్వే, మదరాసు.

పిల్లలు తమ శక్తిని మించి పెరుగు నప్పుడు

త్వరగా ఎదుగుపిల్లలపోషణ, పెరుగుటతో సమముగా జరుగవలెను. అట్లు జరుగనిపక్షమున, పిల్లలు పలుచనై, పాలిపోయి నీరసించి, శక్తిని కోల్పోయి ఆహారమందు ఆసక్తిలేనివారలై యుందురు.

ఈ యధికపోషణకొఱకు డాక్టర్లకును, దాదులకును, హార్లిక్సుకంటెను త్తమమైన పదార్థ మేదియు దొరకదు. అది ముఖ్యములైన ఆహార పదార్థములను జీర్ణమగుపద్ధతిని దొరకునట్లుజేసి మాంసమును, కండరములను, ఎముకలను పోషించును. పిల్లలు ఆటలయందును, చదువునందును వ్యయపరచు శక్తినంతయు హార్లిక్సు తిరిగి సమకూర్చును. తన రుచికరమైన పరిమళముద్వారా హార్లిక్సు పిల్లల ఆకలిని పెంపొందించి ఉత్తేజపరచుటచే పిల్లలు తమ ఆహారమునుండి హెచ్చుశక్తిని పొందగలుగుచున్నారు. చాలమంది బాలబాలికలు యీక్లిష్ట కాలమునందు, ఆటపాటలయందును, చదువునందును పొందు జయమునకు హార్లిక్సును సేవించుటవలన కలిగిన అధికమగు బలము, శక్తియు కారణములు. మీమామూలు దుకాణములోగాని (స్టోరు) కెమిస్టువద్దగాని హార్లిక్సునుగూర్చి నేడే వాకబుచేయుడు.

హార్లిక్సు

శరీరమును వెంపొందించును

H. 4140



మీ చిల్లరవర్తకులతోను, మాతోను ఓర్పు గల్గియుండుడు. ఓడలలో స్థలము లేకపోవుటవల్ల నాగరికా ప్రపంచమున కంతటికిని కలిగిన కార్సు బిస్కట్ల లోటునకు మేమేమిచేయజాలము. కాని మీరు కార్సుబిస్కట్లను పొందగల్గినప్పుడు, వాటియొక్క శ్రేష్టతను మీరు వాటిలో చూడగలరు. వాటినాణ్యతనము లో కొరత చేయలేదు.

ORIGINAL BISCUIT MACHINE 1831

CARR'S TABLE WATER BISCUITS

కరకరలాడును, తేలికగానుండును, బలమునిచ్చును, రుచిగనుండును.

MADE ONLY BY Carr's of Carlisle ENGLAND

© C557

వాళ్లకు సరియైన బలవర్ధక ఔషధం కావాలి

సరియైన పద్ధతి సరియైన మందు కనక తెరియరపోతే బిడ్డల్ని పెంచటం మహాచిక్కు పుట్టిస్తుంది. అలంబిక్‌వారి "గ్రైప్ క్యూర్" ఈ విచారమంతా లేకుండా చేస్తుంది. బిడ్డలకు నిద్రుంపుహాము, విరామ కలిగించే అతీర్థము. కడుపునొప్పి, కడుపులో బాల మొదలైన చిన్న చిన్న జబ్బులకు అన్నిటికీ అలంబిక్ వారి "గ్రైప్ క్యూర్" వాడుడు. పండ్లు వచ్చే కాలంలో అలంబిక్ "గ్రైప్ క్యూర్" ఉపయోగపడటమే కాక పేగులలో నొప్పులను నివారించి వంటి బిడ్డకు చింత నిద్రాంతి నిస్తుంది.

"గ్రైప్ క్యూర్" సహాయంతో లచేసుంది తమ పిల్లల్ని ఆరోగ్యవంతులుగాను, ఉల్లాసవంతులుగాను ఉండగలుగుచున్నారు. పిల్లల విషయంలో వారు దీనిపైనే ఆధారపడతారు.

అలంబిక్ గ్రైప్ క్యూర్

అలంబిక్ కెమికల్ వర్క్సు, మద్రాసు తయారు చేసినది.

A.L. 209—Telugu

సరస్వతీ పాకెట్ డిక్షనరీ

బజారులో నున్న ఈ మాదిరి నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగర్థములు వివరముగా వ్రాయబడినవి. ఇది చేతనున్నవారికి సాధారణముగా పెద్ద నిఘంటువుల అక్కర ఉండదు. హైస్కూళ్లలో చదువు బాలబాలికలకు, ప్రైవేటుగా ఇంగ్లీషు నేర్చుకొనువారికి, ట్యూటర్లకు, మిగుల ఉపయోగకరము. పాకెట్టు సైజు. న్లేజు కాగితాలు. 665 పేజీలు. గిల్టుకాలికో. వెల రు 1-8-0.

వివరములకు:—సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, అని వ్రాసేది.

విటమిన్-డి, లోహము సమృద్ధిగా కలవు

అవుపాలకన్న, గ్లాక్సోలో ముఖ్యమయిన విటమిన్-'డి' లోహము కలిసిన మూడురెట్లధికముగా వున్నవి. దీనిలో యీ రెండు సమపాళ్లలో కలిసినది. ఇది ఉష్ణదేశపు శిశువులకు శ్రేష్ఠమయిన ఆహారము.

SUNSHINE Glaxo

మంచి వర్తకులందరివద్ద దొరకును. సన్‌షైన్ గ్లాక్సో యజమానులు దీనిధరలు హెచ్చింపలేదు.

KOLYNOS DENTAL CREAM

పరిశుభ్రతకు ఇది గుర్తు

చాలా సంవత్సరాలుగా కొలినాస్ డెంటల్ క్రీం 88 దేశములలోను ఎన్నో వేలమంది అతి ప్రీతిగా వాడుచున్నారు. వీరికి కొలినాస్ అనునామమే దంతాలకు, నోటికి పరిశుభ్రతకు గుర్తుగావున్నది. వివిధ దేశాలలోని కొలినాస్ మిత్రులకు అది యింతకాలంగా చేయుచున్నట్టి సేవకు ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు, పడవల సమస్యలు, తాత్కాలికంగా అంతరాయం కల్గించినవి.

అమెరికాలోని కొలినాస్ కంపెనీ, మిత్రరాజ్యాల వారికి కొలినాస్ డెంటల్ క్రీమును తయారుచేయుచున్నది. శాస్త్రీయంగా తయారుచేయబడిన యీ డెంటల్ క్రీం మీ కెల్లరకు అందజేయుటకు అనుకూల పరిస్థితులెప్పుడు వచ్చునా యని ఎదురుచూచుచున్నాము.

KOLYNOS
The World's Favorite
DENTAL CREAM

THE KOLYNOS COMPANY, 22 East 40th Street, New York, N. Y., U. S. A.

No. KIA 1

సిల్కు, ఉన్ని, స్టాండర్డు గుడ్డ తుంపులు

గొప్ప తగ్గింపు! ఇడ, దీపావళి పండుగలకు గొప్ప విడుదల అవ్యక్తకము! సరకు కొద్దిగా ఉన్నది!

మా శాశ్వత ఖాతాదారులకు ముఖ్యముగానున్ను, యితర గుడ్డలవర్తకులకు, యిందు మూలమున సంతోషపూర్వకముగ తెలియజేయున దేమనగా, ఇడ, దీపావళి పండుగల సందర్భమున 10% తగ్గింపు యిచ్చుటకు తీర్మానించుకొంటిమి. బజారుధరల కన్న మా ధరలు తక్కువగా నుండును. సరకు కొద్దిగా వుండుటచేత యీ తరుణాన్ని త్వరగా వినియోగించుకోమని మా ఖాతాదారులను కోరుచున్నాము. ఏలనన, సరకు త్వరలో అయిపోయే అవకాశం వున్నది.

ఎం. బి. స్పెషల్ మిక్సెడ్ నెం. 902:—దీనిలో మెరోసీస్, జార్జెట్టీ, దిల్, ప్యాన్, బాస్కెట్ షేటా, శాటిన్, వాయిల్సు, పాప్లయినులు, లాంగ్‌క్లాత్తు, మల్లులు, టైస్నీస్ టూల్ మర్టింగులు, సూటింగువగైరాలు. వేర్వేరు డిజైనులుగల చీరగుడ్డలుకలవు. 2-15 గజాల పొడవుగలవి. వెలలు 200 పౌ॥ రు. 1800/-, 100 పౌ॥ రు. 660/- 50 పౌ॥ రు. 334/-, 20 పౌ॥ రూ. 135/- లు.

స్పెషల్ ఉన్ని మిక్సు నెం. 911:—ఇందులో ఆకర్షణీయమైన డిజైనులు, సాదాగళ్లు, చారలుగల గొప్పరకపు ఉన్నిగుడ్డలు, పర్జి వగైరాలు ఉండును. స్త్రీపురుషులకు, సూట్లకు, కోట్లకు పనికివచ్చును. అన్నిరకాలు ఇంగ్లీషుడిజైనులు, కలర్లు. పొడవు గజ 5-40 వరకు నుండును. వెలలు 100 పౌ॥ రు. 1050/-, 50 పౌ॥ రు. 835/-, 20 పౌ॥ రు. 338/-, 10 పౌ॥ రు. 172/-, 5 పౌ॥ రు. 88/-.

ఎం. బి. సూలు మిక్సెడ్ నెం. 905:—ఇందులో పాప్లిను, చినట్టు, వాయిల్స్, లాంగ్‌క్లాత్తు, మల్లులు, క్రేపీ, జీన్‌లు, సూటుగుడ్డలు, కోటుగుడ్డలువగైరాలు తదితర పాప్యులర్ డిజైనులుగల, కల్తీనూలుగుడ్డలు, జీన్సు సూటింగు, కోటింగు వగైరాలు తదితర సామాన్య డిజైనులు గలవి ఉండును. పొడవు గజ 3-20 ల వరకువుండును. వెలలు 200 పౌ॥ రు. 660/-, 100 పౌ॥ రు. 335/-, 50 పౌ॥ రు. 170/-, 20 పౌ॥ రు. 70/-.

ఎం. బి. అద్దరకపు చీన్సు నెం. 908:—ఇందులో స్త్రీలకు, బిడ్డలకు, జపర్లు ఫ్రాకులు, స్కర్టులు వగైరాలకు పనికివచ్చే అందమైన నవీన డిజైనులుంగల గుడ్డలుండును. గజ 5-10-15-20 లు పొడవుండును. వెలలు 200 పౌ॥ రు. 600/-, 100 పౌ॥ రు. 305/-, 50 పౌ॥ రూ. 155/-, 20 పౌ॥ రూ. 65/-.

మరా:—ప్రతిఆర్డరుతోను 25% అడ్వాన్సు పంపుకోవలెను. మిగతా మొత్తము బ్యాంకుద్వారాగాని వి.పి.పి. ద్వారాగాని వసూలుచేసుకొనబడును. పై రేట్లలో 10% డిస్కౌంటు యివ్వబడును.

MAISHI BROS.,
Whole Sale Cloth Merchants, 73, Mirza Street, Bombay No. 3

బల్లారి ఆంధ్రనగరం

అచ్చట మహాసభ జరుపుటలో ఔచిత్యము

బందరుమంచి తేళమల్ల రామచంద్రరావు పంతులుగారు ఇలా వ్రాస్తున్నారు.

త్వరలో పశ్చిమాంధ్ర నగరమైన బల్లారిలో ఆంధ్రమహాసభ జరగబోతూ ఉన్నది. కనుక అక్కడ ఆంధ్రమహాసభ జరగడములో ఉన్న ప్రాశస్త్యాన్ని గురించి ఆంధ్రలోకము తెలుసుకోవడం అవసరము.

బల్లారి ఆంధ్రులనగరము

కొందరు కన్నడులు బల్లారిలో ఆంధ్రమహాసభ జరుగకూడదని వాదిస్తూ గవర్నరుగారికి కూడా వ్రాసుకొన్నట్లు పత్రికలలో చదువరులు చూచే ఉంటారు ఓడ్రులు బరంపురాన్ని గడుముకున్నట్లు కన్నడులు బల్లారిని గడుముకోవాలి అని ప్రయత్నిస్తూ ఉన్నారు. దీనికి కొంత పూర్వచరిత్రకూడా ఉన్నది.

కేల్కారుగారి విచారణ

కాంగ్రెసు నిబంధనావళిలో గల భాషా ప్రయుక్త రాష్ట్రవిభజన ననుసరించి బల్లారి నగరాన్ని కన్నడ రాష్ట్రములో కలుపవలసినదని కన్నడులూ, ఆంధ్రరాష్ట్రములో కలుపవలసినదని ఆంధ్రులూ కోరారు. అప్పటిలో జనాభా లెక్కలనుబట్టి తెలుగువారు బల్లారి నగరములో అధికసంఖ్యాకులా లేక కన్నడులా అనే అంశము తేల్చే సాధన సామగ్రి దొరకలేదు. అందువిూద శ్రీ కేల్కారుగారిని కాంగ్రెసువారు ఇది తేల్చమన్నారు. ఆయన సాక్ష్యం తీసుకొన్నే సరికి అది తెలుగువారి నగర మైనట్లు చాలా సాక్ష్యం వచ్చింది. కన్నడులు తమ జనసంఖ్య ఎక్కువని సాక్ష్యం చెప్పారు. వీరిది నిజమనీ, వారిది అబద్ధమనీ నిర్వచించడం అశ్టే బాగున్నట్లు శ్రీ కేల్కారుగారికి తోచలేదు. ఇంకో పద్ధతి ఆలోచించారు. ఆ ఊళ్ళో ఒక పెద్ద హాలులోకి సాయంకాలము 4 గంటలకు పురజనులను రమ్మన్నారు. అక్కడచేరినవారిలో తెలుగువారు ఎక్కువైతే బల్లారినగరము వారిదనీ, కన్నడులు ఎక్కువైతే కన్నడులదనీ ఎంచుతాను అని అన్నారు. ఈలోగా శ్రీ కేల్కారుగారిని కన్నడులు దర్శించి హాలుద్వారంవద్దగల తెలుగువారు నిలువబడి తెలుగువారిని లోపలికిపంపి కన్నడులను వెళ్లకొడుతున్నారని పిటీలు చెప్పారు. శ్రీ కేల్కారుగారు ఈ పద్ధతి వెంటనే విరమించి బల్లారి ఎవరినగరమైనదీ తేల్చడానికి సాధ్యపడలేదనీ, బల్లారిజిల్లాలోని కన్నడ భాగానికి సమీపంలో బ్రిటిషు ఇండియాలో ఉన్న పట్టణం బల్లారిఅనీ, కనుక అది కన్నడరాష్ట్రములో కలుపవలసనీ నివేదిక వ్రాశారు. తెలుగు కాంగ్రెసు నాయకులు మాత్రం నగరానికి హక్కుదారులు లోలేరు. కాంగ్రెసు నిబంధనావళిలో మాత్రమేకదా ఈ ఏర్పాటు - భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణము జరిగి పరిపాలన ఏర్పడ్డప్పుడు అధికసంఖ్యాకులు ఆంధ్రులై ఉండగా కన్నడ దేశములోనికి ఎలా వెళ్లగలదు ఈనగరము ?" అని అప్పటికి మనవారు ఊరుకున్నారు.

తరువాత జనాభా లెక్కలు చూస్తే బల్లారినగరంలో తెలుగువారు అధికసంఖ్యాకులనీ కన్నడులు అధికసంఖ్యాకులు కారనీ తేలింది.

కొన్నాళ్లు తెలుగులో బహిరంగసభలలో మాట్లాడితే అల్లరిచేసేవాళ్లు కన్నడంలో మాట్లాడినప్పుడు తెలుగువాళ్లూ ఇలాగే చేసే సరికి ఎవరి ఇష్టమువచ్చిన భాషలో వారు మాట్లాడవచ్చునని నిర్ణయించుకున్నారు.

కేల్కరుగారి "అవార్డు" ను పురస్కరించుకొని ఆపైపెట్టుగా బల్లారిజిల్లాలోని తెలుగుతాలూకాలను కూడా కన్నడరాష్ట్రములో కలపాలి అనికోరారు. అప్పటిలో ఆంధ్రమహాసభ కార్యదర్శి అయిన సుపర్ల శ్రీరామనరసింహంగారు, ప్రతాపగిరి వెంకటసుబ్బారావుగారు కష్టపడి ఆ ప్రమాదం తప్పించడమే కాకుండా బల్లారి నగరంలో జిల్లా ఆంధ్ర కాంగ్రెసు ఆఫీసు పెట్టుకోడానికి కూడా కాంగ్రెసువారి అంగీకారము సంపాదించారు.

దీనివరమార్థము

ఇప్పుడు ఆంధ్రమహాసభ బల్లారి నగరములో జరుగుతున్నది, అంటే అర్థము ఏమిటంటే "బల్లారి నగరము ఆంధ్రులది" అనే పరమసత్యానికి ఇది నిదర్శనము. మన హక్కును ఇవ్వాళ నిర్ధారణ చేసుకొంటున్నాము. అక్కడ ఏనాటినుంచో సుప్రతిష్ఠితమైన తెనుగుజండాకు జోహార్లు అర్పిస్తున్నాము. "మీ న్యాయమైన హద్దులను మీరి రాకండోయి" అని కన్నడులకు నీతిబోధ చేస్తున్నాము.

—

చీరాల

అక్టోబరు 12:—చీరాల మార్కెటులో యిటీవల కూరగాయ అమ్మువారు నలుగురును, మాంసము అమ్మువారు నలుగురును తప్పుడు రాళ్లుపాడి ప్రజలకు సరుకులు అమ్మరని చీరాల పోలీసువారు కేసుపెట్టిరి. చీరాల సబ్-మేజస్ట్రీటుగారుతరిఫీదు పొందుచున్న జిల్లా మునసఫ్ కే. చంద్రపాల్‌గారు కేసును విచారించి ముద్దాయిలను నేరస్థులనుగాఎంచి ఒక్కొక్కరికి 15 రూపాయలు మొదలు 35 రూపాయలు వరకు జరిమానా విధించిరి.

'ఆక్రమణోద్దేశ్యము లేనిచో అభ్యంతరంలేదు'

బల్లారి సమావేశమునుగూర్చి కన్నడనాయకుని అభిప్రాయ:

(మా విలేఖరుల వద్దనుండి)

బల్లారి, అక్టోబరు 12:— 'బల్లారిని ఆక్రమించుకోవటానికి ఎత్తుగా ఆంధ్రమహాసభను జరుపకపోయేపక్షంలో బల్లారిలోనేమి బెంగుళూరులోనైనా ఆంధ్రమహాసభను జరుపుకోటానికి కన్నడిగులకు ఆక్షేపణలేదు'

వారు 1931 జనాభా లెక్కలప్రకారం బళ్ళారిజిల్లాలోని 9 లక్షల జనాభాలో నూ ఆరు లక్షల కన్నడులు. పాఠశాలలు లేకనూ, కోర్టు భాష తెలుగు అవటంవల్లనూ ఇప్పటికే పీరు బాధలు పడుచున్నారు. సర్ విజయనగరం బళ్ళారిని తెలుగు ప్రాంతముగ పరిగణించినట్లు లోగడ వారి ప్రకటనలవల్ల తేలినది. కన్నడులను శత్రువులుగా మార్చుకొనవారు ఇచ్చగింపరనుకొంటును బల్లారిలో ఆంధ్రమహాసభ జరుపరాదు ఆక్షేపణ తెలుపువారందరూ ఒక్కమాటపై నిలచి కన్నడప్రాంతమును ఆక్రమించుటకీ సభ జరుపుట లేదని ఆంధ్రసోదరులకండి మాట తీసుకొనవలెను. అట్టి వాగ్దానమిచ్చినచో బల్లారిలోనే కాదు. బెంగుళూరులోనే సభ జరుపుకొన్ననూ మనకు అభ్యంతరము లేదు.

శ్రీ అత్తిలి సూర్యనారాయణమూర్తి గారికి సన్మాన- కృతిసమర్పణములు

భీమవరం, అక్టోబరు 11:—నిన్నమధ్యాహ్నం విస్లాకోడేరు దేవాలయ మంటపం హాలులో శ్రీ అత్తిలి సూర్యనారాయణమూర్తిగారికి, ఖుషీమహల్ అనే కావ్యకృతి సమర్పణ శ్రీ అడివి బాపిరాజు గారి అధ్యక్షతను జయప్రదముగ జరిగెను.

అధ్యక్షులు శ్రీ బాపిరాజుగారు ఖుషీమహల్ తత్వమును ఖుషీమహల్ వంటి సంస్థల ఆవశ్యకతను నిజమైన ఖుషీ అనగా నేమో అది మానవసమాజ హృదయాలలో ఏవిధముగా అధిష్ఠించియున్నదో ఆవిషయము లన్నింటినీ సమన్వయపరచి విపులముగా ఉపన్యసించిరి.

ఖుషీమహల్ సభ్యులెల్లరు తమతమ రచనలను గ్రంథరూపమున శ్రీ అత్తిలి సూర్యనారాయణమూర్తిగారికి అంకితమొనర్చిరి. ఈ కావ్యమును శ్రీ చెరుకువాడ వెంకటసుబ్బారావుగారు సంకలితమొనర్చిరి.

కీ॥ శే॥ యం. బాలకృష్ణరావుగారు

కడప, అక్టోబరు 12:—పుట్లంపల్లె జహగీర్‌దారుగారైన శ్రీ యం. కృష్ణరావుగారు వారి స్వగృహములో 72 ఏట ఈ యూరిలో గతశుక్రవారమురాత్రి పంచత్వమొందిరి.

భీమవరం

అక్టోబరు 11:— కడచిన వారం శ్రీ దర్భా వెంకట్రామయ్యగారి అధ్యక్షతను భీమవరం వర్తకసంఘభవనములో కళాభిమానుల సభ జరుపబడి శ్రీ ఆంధ్ర ఎమెచ్యూర్ నాట్యకళామహాసభను రాగల జనవరిలో ఆఖరివారములో భీమవరంనందు జరుపుటకు తీర్మానించబడెను. దానికి ఆహ్వానసంఘాధ్యక్షులుగ తాడేపల్లిగూడెం వాస్తవ్యులు శ్రీ పసలపూడి చంద్రరావుగారిని ఉపాధ్యక్షులుగ శ్రీ అడివి బాపిరాజుగారిని, కార్యదర్శులుగ శ్రీ డా॥ కొండేపూడి చలపతిరావు వేమూరి రాధాకృష్ణమూర్తిగార్లను ఎన్నుకోబడిరి.

అవనిగడ్డ

అక్టోబరు 9:— అవనిగడ్డబోర్డు హైస్కూలులో 4, 5 తరగతులను తీసివేయవలయునని గవర్నమెంటువారు మూడు నెలలక్రిందట నోటీసు యిచ్చిరి. అయినప్పటికి హెడ్మాస్టరుగారి ప్రోత్సాహమువల్ల గ్రామస్థులు యీ మూడు నెలలనంచి పిల్లలను బడికిపంపుతూ రికగ్నిషన్‌కొరకు అనేక ప్రయత్నములు జరిపిరి. తుదకు గ్రామస్థుల ప్రయత్నము నిష్ఫలమయ్యెను.

గుంటూరు

అక్టోబరు 9:— నిన్నటిదినం గుంటూరు పట్టణ చేనేత పారిశ్రామికుల మహాసభ శ్రీ గోలి వరదయ్యగారి అధ్యక్షతను సమావేశమై గ్రామసంఘమును స్థాపించి యీ దిగువవారిని కార్యవర్గముగా యెన్నుకొనిరి. శ్రీ కాటూరి శేషయ్యగారు అధ్యక్షులు, శ్రీ ఆకురాతి వెంకటస్వామి, కనకం వీరభద్రుడు, గోలి లక్ష్మయ్య ఆకురాతి బసవయ్యగార్లు కార్యవర్గసభ్యులు. ఈ సంఘం కేన్ద్రరాష్ట్రీయ చేనేత పారిశ్రామికుల సంఘానికి అనుబంధముగా చేర్చబడెను.

కొండూరు

అక్టోబరు 11:— ఈ పురమునకు క్రొత్తగా మార్చబడియున్న జనాభా బషీరు అహమ్మదుసాబుగారు ఇదివరలో కనిమనరు డెలిగేటుగా నున్న హెల్త్ఆఫీసరుగారి నుండి ఛార్జీగైకొనిరి.



రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి

కుష్టు - సుఖి - చర్మ బొల్లి - ఔషధములు ఏలా ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు పెంట్టెమొదట చికిత్స కనిపెట్టి, వేనకువేల రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) గోపాలపురము, (వయా) రణుగు, తూ॥గో॥

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో, కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.

వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన, ఔషధం. టైఫస్, టైఫాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.

వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC, CHEMISTS, DRUGGISTS & PHYSICIANS,
18/1&19, Lower Chitpur Road.
CALCUTTA.

మీ గుండెలోగల పైత్యమును ప్రకోపించుము

రసభస్మమును వాడ నవసరము లేదు. మీ పడక నుండి బలముతోను ఉత్సాహముతోను దుముకగలరు

ప్రతిదినము మీ లివరులో నుండి రెండు పింటుల పైత్యరసము ప్రేగులలోనికి ప్రవహించుచుండవలెను. ఈ పైత్యరసము ధారాళముగా ప్రవహింపనియెడల, మీరు తిన్న ఆహారము జీర్ణము కాదు. అది ప్రేగులోనే మిగిలిపోవును. అందువల్ల విరేచన బద్ధక మేర్పడును. దేహమంతయు విషమయమై నీరసము నిస్తత్తువ యేర్పడి ప్రపంచము దుర్భరముగా దోచును.

భేదిమందులు తాత్కాలిక సుఖమునే కలిగించును. ప్రేగులు వదిలినంత మాత్రమున అస్వస్థత తొలగిపోదు. ఈ రెండు పింటుల పైత్యరసము లివరులో నుండి ప్రేగులలోనికి ధారాళముగా ప్రవహించుటకు కార్టర్సు మాత్రలు ఉపకరించును. అందువల్ల మీకు మంచి చురుకుదనము కలుగును. ఇవి నిరపాయకరమైనవి. నెమ్మదిగా పనిచేయును. అయినను పైత్యరసప్రసారమునకు అద్భుతముగా పనిచేయును. యెరుపు ప్యాకేజి మీద కార్టర్సు లిటిల్ లీవర్ పిల్సు (Carter's Little Liver Pills) అను పేరు గమనించి కొనుడు. ఇతర నుండులను వాడవద్దు.

CARTER 37

క్రొత్త జీవితము

అతిమూత్రవ్యాధుల నుండి విముక్తి

అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీక్రొత్త విధానమువల్ల సంవత్సరములకొలదిగా అనుభవించిన బాధను మర్చిపోదురు. చదయా మెటిక్, 20 వత్సరాబ్దపుగొప్ప పరిశోధన. అది సుప్రసిద్ధవైద్యులచేసిఫార్సుచేయబడినది. శారతమ్యగురుత్వమును (Specific Gravity) గమనించి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరములేకుండ చక్కెరను తగ్గించును

అన్నిచోట్లను మంచి కెమిస్టులవద్ద దొరకును.

DIAMELIN FOR DIABETES

లోకల్ డిస్ట్రిబ్యూటర్లు: అప్పా అండ్ కో, రాయప్పేట్టనేడ్, మద్రాసు.

అనేక విషయములుగల ఉచిత క్యాటలాగునకు డయామెలినుకు, పోస్టుబాక్సు, నం. 55, డిల్లీకి వ్రాసుకొనుడు.

అశోకా అమ్లాహార్ ఆయిల్

మరులనుపెంచి మెదడునుబల్లగానుంచును

విజయాకెమికల్ మద్రాసు

వెంటనే బయలుదేరుటకు ఎక్కువ వైటు, కాంతికి

Exide

Local Agents:—
THE GENERAL ELECTRIC Co, (INDIA) LTD.
MAGNET HOUSE, Mount Road, Madras.
& at Bangalore, Coimbatore & Hyderabad.

(655)

స్టార్టు చేయుటకు & వైటుకు



రాత్రి, పగలు అనేమాటలేదు. ఎప్పుడైనాసరే

సారిడాన్

అన్ని నొప్పులను 10 నిముషములలో అంతమొందించును.



తన "కర్తవ్యాన్ని" నెరవేర్చడమే మానవునియొక్క అత్యుత్తమ ఆదర్శము. భూతకాలాన్ని గురించి అనుకొనిగాని భవిష్యత్తుకై వేచియుండి గాని ప్రయోజనం లేదు. మీ భవిష్యత్తును కాపాడుకునేందుకు యిప్పుడే ప్రయత్నించాలి.

నేటి మీ కర్తవ్యాన్ని నెరవేర్చారా ?

నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
7, కౌన్సిల్ హౌస్‌స్ట్రీట్, కలకత్తా.
మద్రాసు బ్రాంచి: 362, చైనాబజారురోడ్, ఎస్‌ప్లనేడ్, మద్రాసు.

కిర్లాస్కర్

చెరుకు మిల్లు

ఎద్దులతోను, పవర్‌తోను పనిచేయవచ్చును



పని త్వరగాను, శుభ్రంగాను జరుగును.

ప్రతి కిర్లాస్కర్ చెరుకుమిల్లు అన్నివిధాలా శ్రేష్ఠమైనదిగా నుండునట్లు పరీక్షింపబడినది.

KIRLOSKAR BROTHERS, Ltd.
KIRLOSKARVADI.

కిర్లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్., కిర్లాస్కర్‌వాడి.

ఏజెంట్లు:—ప్యారీ అండ్ కో., మద్రాసు.
రెడ్డి అండ్ కో., తాడిపత్రి.

55 వయేటకూడా మంచి ఆరోగ్యంగా వున్నాడు

కృష్ణ్‌సాల్టుల ప్రశంస

ఎంతోమంది స్త్రీ పురుషులకు, మధ్య వయస్సు వచ్చేసరికి కీళ్లుకొప్పులు వస్తవి కాని పాట్రిక్ దంపతులు అట్లాకాదు. వారు 20 సంవత్సరాలు మంచి ఆరోగ్యాన్ని అనుభవించారు. పాట్రిక్ సతిగారు యిట్లా వ్రాస్తున్నారు:—

"గత ఇరవై సంవత్సరాలు మేము కృష్ణ్ స్వల్పమొతాదును ప్రొద్దున్నే టీలో వేసుకుని పుచ్చుకున్నాము. మేము ఎప్పుడూ జబ్బుగూడా మరచేవాళ్లము కాము. యీ చికిత్సవల్లనే నేను నాభర్త బాగా ఆరోగ్యంగా ఉన్నామని చెప్పడానికి ఎన్నడూ వెనుదీయము. మా డాక్టర్ల బిల్లులు తగ్గిపోయినవి. నాభర్తకు 55 సంవత్సరాలున్నా, 45 సంవత్సరాల వానివలె వుండేవారు. ఆరోగ్యవంతుడంటే ఆయన్నే చెప్పుకోవాలి. ఏ గాల్లోపని చేసినా శ్రమవుండేదికాదు. ఆయనకృష్ణ్ ప్రారంభించక మునుపు, చేతుల కీళ్లనాతంతో బాధ పడ్డారు. కాని యీబాధ సంవత్సరాలక్రితమే మాయమై పోయినా కృష్ణ్ మాత్రం మానలేదు. కృష్ణ్ సాల్టులకు ఆయన పెట్టిన ఖర్చు సక్రమమైనది."

—శ్రీమతి ఎల్. సి. పాట్రిక్.

కృష్ణ్ ప్రకృతి సిద్ధమైన ఆరు లవణాల సమ్మేళనం. అది మీ కాలేయం, మూత్రపిండం, జీర్ణకోశాలకు చురుకు కలుగజేసి, ఆరోగ్యంగాను, సక్రమంగాను పనిచేసేటట్లు చేయును.

అన్ని స్టోర్లు, కెమిస్టులు, బజార్లలోను లభించును. Kruschen.

No. 6

తావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి ప్యాకింగుకు. 9 అిలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-82)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO. P. B. 330, LAHORE.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్త్ బీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురశవాకం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి
యిస్యూచేయబడి చందాచేయ
బడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము
(30-6-48) రు. 27,57,336
రిజర్వు వగైరా ఫండులు రు. 28,01,800
మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/-లు నుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవ మీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వబడును.

ఎన్. గోపాలఅయ్యర్,
సెక్రటరీ.

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

పండిత నాదిరాజు శాస్త్రివారి ఆయుర్వేద నిలయములో అన్ని ఆయుర్వేదౌషధములు దొరకును అన్నివ్యాధులకు చికిత్సచేయబడును బెజవాడ.

శగలకు రామబాణం

ఘనసారదంధిని

ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అంటు రోగములకు, స్త్రీల కుసుమవ్యాధులకు, మూత్రవ్యాధులకు సజాయుధము. సీసా 1-కి రు. 1-8-0. అనుపానమునకు చందిని అత్తరు సీసా అ. 8/- వి. పి. అ. 9

పి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

స్వభాను నం॥ ఆశ్వయుజ బ॥ చవితి 1943 నం॥ అక్టోబరు 17 ఆదివారం

ఆ॥ చ సా 4-42 రో రా 3 7 వర్జ్యం రా 6-52 ల 8-31 కు.

బ॥ పంచమి అక్టోబరు 18 సోమవారం

సో॥ పం సా 5-9 మృగ తె 4-22 వర్జ్యం ఉ 9-1 ల 10-42 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ ఆశ్వయుజ బ॥ తృతీయ శనివారము

మా పాఠకులకు

మాకు అతీతమగు కారణములచే, సోమవారమునుండి నేటివరకును ఆంధ్రపత్రిక యథాపూర్వముగ నాల్గు పేజీలలో ప్రకటింపజాలక పోయినందులకు చింతిలుచున్నాము. చెన్నపట్టణ ప్రజాజీవితమునంతను తారుమారొనర్చిన వరదల గురించి ప్రభుత్వమువారు వెల్లడించిన వివరముల వలన, పాఠకలోక మీ కారణముల కొంతవర కూహించుకొనియే యుందురు. ఆవరదల ఫలితముగ నగరము నందలి విద్యుత్ సౌకర్యములు గత ఆదివారము సాయంత్రము చెడిపోయినవి. దానితోపాటు నగరము నందలి ఇతర యంత్రశాలలును, విద్యుచ్ఛక్తిచే నడుపబడు ముద్రణాలయములునుగూడ నిలచిపోయినవి. అధమము సోమవారమునాటికైనను మరల ఈ విద్యుత్ సౌకర్యములు చక్కపరుపబడునని మే మాశించితిమి. కాని ఆయాశ తుదిక్షణమున విఫలమైనది. అయిన పత్రికా కార్యాలయో ద్యోగులు ఏ మాత్రము విస్మయ మందక, పత్రికా ప్రచురణయం దెట్టి అంతరాయమును కలుగనీయ రాదను దీక్షతో, ముద్రణా యంత్రముల స్వయముగ దిప్పి, రెండు పేజీలతో, నాటి పత్రికను ముద్రించి, చెన్నపట్టణము నందలి పాఠకులకు మాత్రము అందజేయగల్గిరి. విద్యుచ్ఛక్తి ఇంతలో సమకూడు సూచనలు గన్పింపకపోవుటచే, ఆ మరునాటినుండియు ఆంధ్రపత్రిక సైజును రెండుపేజీలకు తగ్గించి, సమగ్రమగువార్తలతో చేతియంత్రమునే ముద్రించి, ప్రచురించి అన్ని ప్రాంతములవారికి అందజేసితిమి.

నేటినుండి విద్యుత్ సౌకర్యములు మరల లభించుట సంతసదాయకము. కాని గతవారపు సంఘటనలచే వెల్లడియైన చెన్నపట్టణ పరిస్థితులు అధికారులుతగ గర్వింపదగినవి గావు. గతవారపు వరదలు చెన్నపట్టణ ప్రాంతములలో గురిసిన వర్షముచే గల్గిన పనియె వరును చెప్పజాలరు. నగరమునకు కొన్నిమైళ్లదూరమున చెరువులు తెగుటచే, నీ వరదలు సంభవించెనని అధికారులే అంగీకరించుచున్నారు. ఆ చెరువుల స్థితి అంత ప్రమాదకరముగ నున్నచో, పి. డబ్ల్యు. శాఖాధికారులకు తెలిసియే యుండవలెనుగదా. వారా విషయమై చెన్నపురపాలకాధికారులకు ముందుగ నెందుకు హెచ్చరింపలేదు! అటుల హెచ్చరించినచో, మదరాసు ఎలెక్ట్రిక్ కంపెనీవారు, విద్యుత్ యంత్రాలయములలోనికి నీరురాకుండ సకాలమున ఏర్పాటులొనర్చుకొని యుండెడువారుగదా. అదిగాక ఒకచోటనున్న యంత్రాలయములకు ఏ కారణముచే గాని ప్రమాద మేర్పడినయెడల, ప్రజా సౌకర్యములకు భంగముగలుగకుండ ఇతరఏర్పాటు లొనర్చుటవనరమను విషయమును అధికారులకు తెలిసియుండవలెనుగదా. అట్టి ఏర్పాటుల నేల గావింపలేదు. ప్రస్తుత పరిస్థితులలో నీ విషయము నగరవాసుల హృదయముల మరింత ఆందోళన పరచుచున్నది.

ఎలెక్ట్రిక్ కంపెనీవారు గతవారము రోజులయందునుగూడ పరిమితియగు విద్యుచ్ఛక్తిని తయారుచేయుచునే యుండిరి. కాని, దానిని పంచిపెట్టుటలో కంపెనీవారు నిర్ణీతమగు సూత్రములనుగాని, సిద్ధాంతములగాని అనుసరించినటుల గనుపింపదు.

దూదిబట్టల గరిష్ఠ ధరల గూర్చి అపోహలు

టెక్స్‌టైలు కంట్రోలుబోర్డు అధ్యక్షుని ప్రకటన

బొంబాయి, అక్టోబరు 15:— టెక్స్‌టైలు కంట్రోలుబోర్డు అధ్యక్షుడు శ్రీ కృష్ణరాజ్ ఠాకర్సీగారు పత్రికలకు యీ క్రింది ప్రకటన పంపియున్నారు.

టెక్స్‌టైలు కంట్రోలుబోర్డు సభకు అనంతరం పత్రికలలో ప్రకటింపబడిన వార్తలబట్టి డిశంబరు 1 వ తేదీనుండి బట్టల గరిష్ఠధరలు 30% తగ్గింపబడునని మిల్లులవారు వర్తకులు, ప్రజలు అపోహకలిగియున్నట్లు వెల్లడి యగుచున్నది. అలా అనుమానపడుట కెట్టి ఆధారములేదు. వెనుక ఆగస్టు 19 వ తేదీని ప్రభుత్వంవారు 12 రకాల బట్టలకు 4 నెంబర్ల నూలుకు మాత్రమే గరిష్ఠధరలు ప్రకటించిరి. అప్పటి మార్కెటుధరలకు ప్రభుత్వం ప్రకటించిన ధరలు చాలాతక్కువగానే యుండెను. కాని యీ విధముగా ధరలు తగ్గింపబడినను కొనేవారికి లాభించలేదు. అందువల్ల మిల్లులనుండి బయటికివెళ్లే ప్రతి బట్టలసరకుమీద చిల్లరగాఅమ్మవలసిన గరిష్ఠధరలను ముద్రించి పంపుటకు కమిటీ నిశ్చయించినది. ఈ లాగు చేయుటవల్ల గుడ్డలు కొనేవారికి యిప్పటికన్నను 20% లాభించును.

రాయలసీమ ఖామ నివారణ సహాయనిధి

బొంబాయి కమిటీ ఉద్దేశ్యము

బొంబాయి, అక్టోబరు 12:-రాయలసీమ ఖామనివారణ సహాయనిధి కార్యదర్శులు మదరాసుప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాయలసీమ ఖామనివారణ కార్యముల విషయమున మదరాసుప్రభుత్వంవారు చేయు సహాయముతోపాటు తమ కమిటీ ఉద్దేశించిన సహాయపనులను దెలుపుతూ యీ క్రింది లేఖ వ్రాసియున్నారు.

బొంబాయిరాష్ట్రంలో రాయలసీమ ఖామబాధితుల సహాయార్థము శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్య యం. యల్. ఏ గారి సహకారంతో వసూలు చేయబడు నిధితో రాయలసీమ ఖామ ప్రదేశాలలో కద్దరు ఉత్పత్తి శాలలు స్థాపించి ఖామ బాధితులకు బట్టలు, పంచుట చౌక ధాన్యాల కొట్లు స్థాపించుట మున్నగు యితర సహాయ కార్యములు చేయుట ఉద్దేశింపబడియున్నది. ఇట్టి పయత్నములవల్ల రాయలసీమకరవు ప్రాంతాలవారికి శాశ్వతకీర్తిని సహాయమొసగుటయే కమిటీ అభిప్రాయమై యున్నది. కమిటీకి రాజకీయాలతో ఏమాత్రం ప్రసక్తి లేదు. ఖామబాధితులపట్ల కనికరభావంతో యీ ప్రయత్నాలను కమిటీ సాగిస్తున్నది. కాని పేరుకాదు. కమిటీవారు నిర్వహించబోయే సహాయ పనులకు స్థానిక ప్రభుత్వాధికారుల సహకారము కావలసి యుండవచ్చును. కావున అట్టితోడ్పాటు కమిటీవారికి జూపబడగలదని కమిటీవారు ఆశిస్తున్నారు.

కలకత్తా క్షుద్బాధితులు

కలకత్తా, అక్టోబరు 15:— నిన్నటిదినం కలకత్తాలో మొత్తం అన్ని ఆస్పత్రులలోనూ 233 మంది క్షుధార్తులు చేర్చుకొనబడిరి. 82 మంది మరణించిరి.

పోర్చుగలులో సైనికసంచలనం

లిస్బను, అక్టోబరు 14:—సైన్య విన్యాసములుగాను మూడు డివిజనుల పోర్చుగీస్ సేనలు సిద్ధంగా నున్నవని యీవాళ అధికారికత్వ ప్రకటింపబడెను. సైనికుల సమీకరణ కార్యముకూడా కొన్నాళ్లుగా మరుగుగా సాగుచున్నవి. పౌరరక్షణలు బలపరచవలసిన అవశ్యకతను అధికారులు ప్రకటనలద్వారా ప్రజలను హెచ్చరించియున్నారు.

వల్టర్నో మైదానంలోని జర్మను సేనలకు ముప్పు

కెస్సెల్‌రింగ్ సేనల తిరుగుదాడులు

రోం ముట్టడికై జర్మనుల సన్నాహాలు

లండను, అక్టో 15:— వించియాటూరోను మిత్రసేనలు ఆక్రమించినదనీ ఇంకా అధికారికత్వ గ్రువపడలేదనీ చెప్పినాక ఆల్జీర్సు రేడియో ఇల్లా చెప్పింది. ఇదే నిజమైతే రోంకోసం నిజమైనయుద్ధం ప్రారంభమైనదన్నమాట. జర్మనుసేనాని కెస్సెల్‌రింగ్ ఇంకో 40 మైళ్లు వెనక్కు పోవలసి వుంటుంది. అప్పుడేమిత్రసేనలు పశ్చిమదక్షిణ దేశాలనుంచి రోంముఖంగా పోతున్నయ్. ఇక పంచమ అష్టమసేనలు ఇపర్నియాపైకి ముమ్మరంగాపోవచ్చు. వల్టర్నోపు ఉత్తరంగా మైదానంలో ఉభయసేనలు తిరిగి పోరుకు తమతమ బలాలను సమాయత్త పరచుకొంటున్నాయ్. తిరుగుదాడికి కెస్సెల్‌రింగూ, రెండవదెబ్బకు జనరల్ క్లార్కు క్రొత్త క్రొత్త సేనలను, తీసుకొస్తున్నారు. ఈ ప్రధానమైన జంక్షను పతనంతో వల్టర్నో మైదానంలోని జర్మనుసేనలకు ముప్పువచ్చి పడిందే."

రోం ముట్టడికి జర్మనుల సన్నాహాలు

"మిత్రసేనలు దిగుతాయనే భయంతో టైబర్‌నదీ ముఖ్యద్వారానికి ఉత్తరంగా ఇటలీ పశ్చిమ తీరాన్నుంచి జర్మనులు ఖాళీ చేయిస్తున్నారు. ఈ లోపున రోం ముట్టడికి సన్నాహాలు చేస్తున్నారు. ఎనుర్జెన్సీ రేషనులు ఇవ్వటం మొదలుపెట్టారు. ప్రజలు మూడురోజులకు సరిపడనీరు నిలవచేసుకోవలెననిగూడా ఉత్తర్వు చేశారు. అని ఆల్జీర్సు రేడియో కథనం.

మిత్రసేనల ముందంజ

వల్టర్నోకు ఉత్తరంగా మిత్రసేనలు జయప్రదంగా దిగి ముందుకుసాగుతున్నవి. తీవ్రంగా పోరాటం జరుగుతోంది. కానకలేండాను అష్టమసేన ఆక్రమించినదని మిత్ర ప్రకటన వెలువడినట్లు ఆల్జీర్సు రేడియో ఉల్లేఖించింది.

జర్మను విమానాలు సంతతమూ గుండ్లనూ వర్షిస్తున్నా మిత్రసేనలు వల్టర్నోనుదాటి ముందుకు పోతున్నవనీ, వల్టర్నో ఉత్తరపు ఒడ్డున దిగిన మిత్రసేనల ధాటికు తాళలేక జర్మను సేనలు వెనుకంజ వేయుచున్నవనీ వల్టర్నో లోయలో చాలాభాగం జర్మనులు ఖాళీచేశారనీ, ఒక వందమంది మాత్రం మన ఖైదీలుగా చిక్కారనీ రాయిటర్సు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

వల్టర్నో మిత్రసేనల గమనము కెస్సెల్‌రింగ్ సేనల వెనుక మిత్రసేనదిగి టాంసుక, ఫిరంగులు, మున్నగువాటితో మహాసంరంభంతో ముందుకు పోతోందనీ ఒక మిత్రప్రకటన తెలుపుతోంది. పంచమసేన పురోగమనానికి వాతావరణం అంత అనుకూలంగాలేదనీ అష్టమసేనకా సన్నేహాడా ఆక్రమించినట్లు అధికార ప్రకటనలో లేదనీ పంచమసేన సముద్రమునుంచి అప్పెనైన్ శ్రేణి వరకు 2 మొదలు 5 మైళ్లవరకూ పురోగమించెననీ కెస్సెల్‌రింగ్ క్రొత్తసేనలతో ఎదుర్కొంటున్నాడనీ రాయిటర్సు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. వించియాటూరోకు 8 మైళ్లదూరంలో 8 వ సేన ఉన్నదనీ కాపువారు ఉత్తరాన రోంపుపోయే మెయిన్ రోడ్డును మిత్రసేనలు అప్పుడే ఛేదించినవనీ కెయిరోరేడియో చెప్పింది.

వల్టర్నోయుద్ధం ముమ్మరమౌతోంది

లండను, అక్టోబరు 16:— వల్టర్నోయుద్ధం ముమ్మరమౌతుంది. అమెరికన్ సేనలు కొండలపై స్థావరము లేర్పరచుకొని మైదానములోనికి ఫిరంగుల ప్రేల్పుచున్నవి. కాపువాప్రాంతాన మరికొన్ని బ్రిటిషుసేనలు నదిని దాటుట ముఖ్యవిశేషము. మళ్లు ముఖంపట్టిన జర్మను సేన ఇటాలియన్ పౌరులపై కసితీర్చుకొను చున్నదని రాయిటర్సు ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు.

యుద్ధానంతరం అమెరికా అధ్యక్షపదవి

రూజ్వెల్టుగా రుండక పోవచ్చు

వాషింగటను, అక్టోబరు 15:— అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్టుగారు నేడొకానొక సందర్భంలో మాట్లాడుతూ యుద్ధానంతరం తాము అమెరికా సం. రా. ప్రభుత్వానికి అధ్యక్షులుగా నుండక పోవుటకు అవకాశ మున్నదని సూచించారు.

అమెరికా అధ్యక్ష పదవికి వెండెల్ విల్కీగారి ప్రచారము

వాషింగటను, అక్టోబరు 14:— అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లికను పక్షము తరపున నామినేషను సంపాదించేందుకై వెండెల్ విల్కీగారు త్వరలో గొప్ప సంచార కార్యక్రమము ప్రారంభించనున్నారు.

23 వ ఆంధ్రమహాసభ

బల్లారిలో గొప్ప ఏర్పాట్లు

ప్రతిఘటన సన్నగిల్లినది

(స్వకీయవిలేఖరి)

బల్లారి, అక్టోబరు 15:— ఈనెల 23 వ తేదీనుండి బల్లారిలో జరుగనున్న 23 వ ఆంధ్రమహాసభకు గొప్ప ఏర్పాట్లు జరుగుచున్నవి.

ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ గుడుమూరు తిమ్మప్పశ్రేష్టి (ఛేంబర్ ఆఫ్ కామర్సు అధ్యక్షులు) గారి "సిట్రిప్రెస్" ఎనిమిది ఎకరముల ఆవరణలో గొప్పపందిళ్లు, మహాసభ మంటపము అహోరాత్రులు వందలకొలది కూలీలకృషిచే తయారైనవి. మహాసభా మంటపమునకు ఆంధ్ర విజ్ఞానమును అఖండముగ వెదజల్లిన విజయనగర సామ్రాజ్యదినములు స్ఫురించునట్లు "విజయనగర" భవనమని నామకరణమొనర్పబడెను. కడు విశాలముగనున్న యీ ఆవరణలో పెద్దబంగళాలుండుటచే, వానిలో నాయకులకు విడిది ఏర్పాటుచేయబడెను. ఆవరణ అంతయు విద్యుద్దీపములతో ప్రకాశవంత మొనర్పబడెను. నీటివసతికై కొళాయిలు ఎనిమిది ఆవరణప్రదేశములలో ఏర్పాటగుచున్నవి. స్నానసౌకర్యమునకై ఆవరణలో నున్న చెరువు ఉపయోగింపబడును. ఊరేగింపుటుత్సవమునకై రెండు ఏనుగులు, అశ్వములు రప్పింపబడును. ప్రతినిధులకు, పత్రికా విలేఖరులకు విడిది ప్రత్యేకింపబడును. బ్రహ్మాండమగు యీ ఏర్పాట్లన్నియు, శ్రీ తిమ్మప్పశ్రేష్టిగారి అధ్వర్యణక్రింద, జరుగుచున్నవి. బల్లారిలోనున్న ఆంధ్రయువకులు నడుముకట్టి, అహోరాత్రములు కడు ఉత్సాహముతో కార్యములను సాధించుచున్నారు.

ప్రాతికూల్యం తగ్గినది

తిమ్మప్పగారు పత్రికల కిచ్చినవాగ్మూలములో బల్లారిలో ఆంధ్రమహాసభను జరుపుటలో, కేల్కారు నిర్ణయమునకుగాని, ఆంధ్రకర్ణాటక సరిహద్దును సవరించుటకుగాని, ఉద్దేశములేదనియు, బల్లారిలోనున్న ఆంధ్రులకు వైజ్ఞానికోత్తేజమొసంగుటయే ముఖ్యోద్దేశమనియు చెప్పియుండుటవలన, ఇంగితజ్ఞులు, ప్రాజ్ఞులు అగు పెద్దకుమందికన్నడసోదరులు, అంతకుముందు లోనైన భీతినిత్యజించి, తమ ప్రతిఘటనను ఉపసంహరించుకొనుచున్నారని తెలియుచున్నది.

అఖిలాంధ్రజాతికి వన్నెపెట్టిన విజయనగర సామ్రాజ్యమునకు కేంద్రమై కొన్ని శతాబ్దములవరకు విలసిల్లిన హంపీక్షేత్రమున కాకరమైన యీ బల్లారి మండలములో మొదటిసారి జరుగనున్న ఆంధ్రమహాసభకు కోస్తాజిల్లాలనుండి పెక్కుమంది ప్రతినిధులు వచ్చి స్థానికాంధ్రులలో వైజ్ఞానిక చైతన్యమునుమడించునట్లు జయప్రదముగ కొనసాగింతురని నమ్మబడుచున్నది. కోస్తాఆంధ్రులు తమ కర్తవ్యమును నెరవేర్తురని ఆశింపబడుచున్నది.

ఆంధ్ర మహాసభకు బళ్లారిరెడ్డి యువజనసంఘ సహకారము

బళ్ళారి, అక్టోబరు 14:—ఆ ఊరు లో ఇటీవల స్థాపితమైన బళ్లారిజిల్లా రెడ్డి యువజన సంఘము, నిన్నటి సమావేశములో, బళ్ళారిలో జరుగనున్న ఆంధ్ర మహాసభకు పెక్కుమంది ప్రతినిధులను పంపుటకు తీర్మానము జరిగెను.

హెచ్. వీరారెడ్డిగారు అధ్యక్షులు, అగ్రాసనము పూనిరి. రెడ్డిబాలుర విద్యాభివృద్ధిని గావింపవలెననియు, ఆలూరులో ఉన్నత పాఠశాలను పెట్టవలెననియు, సర్ విజయానందగారికి ఆలూరులో బహిరంగ సన్మాన మొనరింపవలెననియు, ఖామ నివారణపు పనులను ఇంకా రెండు మాసముల కాలము పొడిగింపవలెననియు, ఇతర తీర్మానములు కావింపబడెను.

ఆలూరు తాలూకా ఆంధ్రమహాసభ

ఆలూరుతాలూకా ఆంధ్రమహాసభ నిన్న, ఆలూరులో జొహరాపురం హనుమంతరెడ్డిగారి అధ్యక్షతను జరిగెను.

హెచ్. వెంకట్రామరెడ్డి, హెచ్. వెంకటేశ్వరరావుగార్లు కార్యదర్శులుగాను, పదిమంది కార్యనిర్వాహులుగాను ఎన్నుకొనబడిరి.

మదరాసు జిల్లా ఆంధ్రమహాసభ

మదరాసు, అక్టోబరు 16:—

బళ్ళారిసభలకు పైసభనుండి ప్రతినిధులెన్నికకర్షములవల్ల ఆగిపోవుటచే ఈ నెల 19 వ తేది సాయంకాలము 6 గంటలకు మదరాసు మహాజనసభ హాలులో ప్రతినిధులు స్థానిక సంఘసభ్యులు ఎన్నుకొనుటకు సభ జరుగునని కన్వీనరుగారు తెలుపుచున్నారు.

మద్రాసు కమ్యూనిష్టులకు ఏ. ఆర్. టి. శిక్షణము

మద్రాసు కమ్యూనిష్టు పార్టీ సభ్యులు ఏ. ఆర్. పి. వుద్యోగములలో చేరుట తీర్మానించుకొనిరి. వారికి ప్రత్యేకశిక్షణ మొసంగబడును.

మోహంసచేయు ముఖరాగమునకు

కాంతి టాయిలెట్ సోపు.



కొవ్వు సంబంధములేనిది

క్షామనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, అక్టోబరు 16:—

నేడు అందిన మొత్తములు

సరస్వతీ నిలయం ఖాజీపాలెం కార్యదర్శి టి. వి. శివయ్య గారి ద్వారా	రు. 5-0-0
గుడిపాటి శ్రీరామచంద్ర మూర్తిగారు కొరుకలూరు కైకలూరు తాలూకా	రు. 5-0-0
గుడివాడతాలూకా పామర్రు బట్టల వర్తకసంఘం	రు. 10-0-0
బి. రెడ్డి అండు కంపెని గోపాలపురం తూ॥ గో॥ జిల్లా	రు. 10-0-0
సీతారాం సూర్య స్మారకముగ దేవరకొండపురు పోత్తం గారిద్వారా (రోమ్మేరు)	రు. 5-0-0
లోగడ వసూలైన మొత్తం	రు. 17,447-12-3
వెరశి	రు. 17,482-12-3

స్థానిక వార్తలు

రాఘవేంద్రరావు చిత్రపట ఆవిష్కరణ సభ ఆగిపోయింది

మద్రాసు, అక్టోబరు 16:—డా॥ యం. ఆర్. జయకరగారు అస్వస్థతవల్ల మదరాసుకు రాలేనందున 17 తేది ఆంధ్రమహాసభలో జరుగవలసివున్న రాఘవేంద్రరావు చిత్రపట ప్రతిష్ఠాపన సభ ప్రస్తుతం ఆగిపోయిందని స్మారకసంఘ కార్యదర్శి తెలియజేస్తున్నారు.

ఉద్యోగుల మార్పులు

ఆర్. కృష్ణస్వామయ్యంగారు, సెలవు నుండి రాగానే బళ్ళారి జిల్లాబోర్డు ఇంజనీరుగ నియమింపబడిరి.

ఆర్. రామమోహనరావుగారు బళ్ళారి నుండి విశాఖపట్నం జిల్లాబోర్డు (ఉత్తర) ఇంజనీరుగ మార్చబడిరి.

టి. కె. అరుణాచలంగారు, సుత్తికరవు డివిజను ఎగ్జిక్యుటివు ఇంజనీరుగ నియమింపబడిరి.

జనాబు సయ్యదు బషీరుద్దీను సాహెబుగారు, ఏలూరు అసిస్టెంటు ఇంజనీరు నవంబరు 1 నుండి 3 సెలవు సెలవొసంగబడిరి.

పి. కృష్ణమూర్తిగారు శ్రీకాకుళంలోను, యాహియాసాహెబుగారు, నర్సరావుపేటలోను, కె. గోవిందమీననుగారు మల్లాపురంలోను ఎక్సైజు ఇనస్పెక్టర్లుగ నియమింపబడిరి.

పి. సుబ్బకృష్ణయ్య నాయుడుగారు, తిరుపతిలో జిల్లామునసబుగా నియమింపబడిరి.

ఎన్. చంగయ్యగారు తాడిపత్రి కరువు డివిజనులోను కె. బ్రహ్మానంద మూర్తిగారు దుర్గిరాలలోను సూపరింటెండింగు ఇంజనీర్లుగా నియమింపబడిరి.

ఉత్తర ఆర్కాటు జిల్లాబోర్డు 1944 జనవరి 12 వరకు రద్దుచేయబడెను.

ఇ. చెనెటు ఐ. సి. ఎస్. గారు సెలవు నుండి రాగానే విశాఖపట్నంజిల్లా కలక్టరుగ ఎస్. జోసెఫ్‌రెడ్డిగారి స్థానే నియమింపబడిరి.

మహమ్మదు హిమాయతుల్లాగారు ప. గోదావరినుండి తూర్పు గోదావరి డిస్ట్రిక్టు కలెక్టరుగ మార్చబడిరి. అక్కడున్న మహమ్మదు అమీనుద్దీనుగారు గుంటూరులో పెర్మనెంటు ఉద్యోగానికి మార్చబడిరి.

నగరములో బస్సు ప్రయాణము

బస్సుటెర్మినసులవద్ద జనసమ్మర్దము ఎక్కువగావుండుటచేత ప్రయాణికులకు కూపనులిచ్చి, బస్సులలో ఎక్కించునట్లు పోలీసుకమిషనరుగారు ఏర్పాట్లుచేసిరి.

కుముద్వతీ ప్రాజెక్టు

అనంతపురం, అక్టోబరు 14:— పెన్నాఖరు కుముద్వతీ ప్రాజెక్టు ఖామ నివారణ పనులలోనే ప్రారంభించుటకు ప్రయత్నములు జరిగెనుగాని ఆ పనిలో అక్కస్కిల్లు లేబరు - అనగా మంటి పని మొదలగు మొరటు పనులు అల్పముగానే ఉన్నదున ఇప్పటికది ప్రారంభింపసాధ్యపడదని కలెక్టరుగారికి ప్రభుత్వమువారి నుండి తెలియజేయబడినదట. ప్రకృతం ఆ యాశ నిరాకరింపబడి.

పనితనము



నాణ్యతను హెచ్చించును

కాటన్ వూలుయొక్క ఆధిక్యత సక్రమమైన ఏకుడుపై ఆధారపడియున్నది. "సూర్యుడు" "సింహము" మార్కులుగల ఖటావ్ ఎబ్బార్డెంటు కాటన్ వూలు స్వచ్ఛతకున్నూ, నాణ్యతకున్నూ ఆదర్శప్రాయముగా భావించబడుచున్నది. దాని నిర్మాణములో ప్రతి స్వల్ప విషయమునందును మిక్కిలి శ్రద్ధ తీసుకొనబడుచున్నది. ప్రతి ఏరుట, తెలుపు చేయుట, ఏకుట, స్టెరిలైజు చేయుట, ప్యాకింగ్ చేయుట మొదలైన అన్ని విషయములయందును మిక్కిలి నిపుణులైన వారు వుత్తమ పద్ధతులనుసరించి పని చేయుచున్నారు.

ఖటావ్

సూర్యుడు మార్కు SUN BRAND సింహము మార్కు

ఎబ్బార్డెంటు కాటన్ వూలు.

తయారు చేసినవారు: ఖటావ్ మిల్సు, బొంబాయి.

నరసూస్ టీ

ధరలూ తృప్తులూ అసమానము

రుచిలోగాని ధరలు అనుకూలతలోగాని యితరములు - మిమ్ము తృప్తిపరచలేవు.

మీగత వివరములకు మెయిల్ ఆర్డరులకు దినువ అడ్రసుకు వ్రాయుడు.

నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

హెడ్డాఫీస్. సేలం.

బలహీనస్థితిలో నున్నప్పుడు

న్యూరో-మస్టాన్

వాడుడు.

కోల్పోయిన బలమును తిరిగిచేకూర్చి మంచి ఆరోగ్యము నొడగూర్చు ప్రసిద్ధమైనటానిక్. నరములబలహీనత, తలదిమ్ము, పాలిపోవుట, ఆకలి మందగించుట మొదలైనవాటికి బాగుగా గుణమిచ్చును.

Agents:—ASSOCIATED SUPPLIERS, 86/B, Clive Street, Calcutta.

వెలవని గ్యారంటీరంగునూలు

యే నెంబరుకైనా మాకు వ్రాయుడు

ఏ. ఆర్. పి. సారథి,

రాంనాడ్ రోడు - - - మధుర.

ఈ బలహీనత ఎక్కువకాలం ఉండకుండా చెయ్యండి

జబ్బుపడి రేచిన తర్వాత తిరిగి కొద్ది కాలంలో బలంచేకూరడానికీ; వల్లులు కానున్నవారు, దిద్ద తల్లుడు తమ బలాన్ని కాపాడుకోడానికీ, తిరిగి బలం పొందడానికీ; మలేరియావల్లనూ ఇంకా ఇతర జ్వరాలవల్లనూ కలిగిన రక్త వివర్ధతన కలిగినప్పుడు; ఏ. బి. డి విటమిన్లు లోపించినప్పుడు; అన్ని విధములయిన బలహీనతకు విటోపెరిన్ ఉత్తమ రసాయనము. మార్ట్ భాగాలు, తేనే ఆధారంతో రుచికరంగా తయారుచేసిన విటోపెరిన్ రోగానికి అవసరమైన విటమిన్లను, ధాతువులను చేకూర్చును.

I·T·L

విటోపెరిన్

సెల్లింగ్ ఏజంట్లు: బెస్ట్ అండ్ కో. లిమిటెడ్

VBK-I-TG

ఉచితము ఉచితము

అమ్మము అంటని

రంగు రంగుల

ఆభరణములు

చిరస్థాయి సౌందర్యముతో క్రమమైన తళుకులతో మెరయు



10 సంవత్సరములు గ్యారంటీ. 300 లకు మించిన డిజైన్లుగల క్యాటలాగు ఉచితముగా పంపబడును

బి.ఎ. అంబర్ అండ్ సన్ 157, గిర్గాం రోడ్డు, బొంబాయి

Opp. మెజిస్టిక్ సినిమా (A. P.) బొంబాయి 4.

పర్చుసుండీలు: 4 సుండీల సెట్టు రు. 4-4-0.

ఏజెంట్లు కావలెను.

నం. 1. పతకముగల ఫ్యాన్సీ మెడగొలుసు రు. 7-8.
నం. 2. రాయిపొదిగిన ఉంగరం రు. 5 (9 క్యాలు అసలు బంగారపుది రు. 12-8-0)
నం. 3. కట్టాకి చెవిలాలు జత రు. 5-8-0
నం. 4. పేదురాళ్లుగల చెవిపోగులు జత రు. 11-8
నం. 5. రాళ్లుపొదిగిన చెవిపోగులు జత రు. 10-12
నం. 6. బిందిరశాల గాజులు జత రు. 3-8-0
నం. 7. కళ్ళ-లింకులు జత రు. 4-4-0
నం. 8. ఇంగ్లీషు క్లిప్పుగల రిస్టువాచిగొలుసురు. 7-8

సుఖకరమైన అధిక ముఖక్షౌరాలు

100 కి 500 వంతున అదనపు

ముఖక్షౌరాలే కావచ్చు,

కాని, సంతృప్తితో వాడుతూవున్న 50,000 ల మందికి మించినవారిలో వొకరి నించి వచ్చిన యీ స్తుతి పత్రము అంతకన్నా గొప్ప విశేషం!


O. S. KAYNE B.A. B.A.
Wholesale Rep. - M. & M.
Madras Agents

Kayne Bros
The Razor Specialists
MADRAS 2nd, August 1943

To,
Messrs. Spencer & Co., Ltd.,
Chemists Department,
Madras.

Dear Sirs,

Having accidentally broken my RAZOR Razor Blade, kindly supply me fro cash 8 new one through the Bearer of this letter.

It may interest you to know that since March this year I have not bought any new Blades, but have been using two old Blades only; and with the help of your Renzo Stone, I have been getting an excellent shave every morning these past four months.

Yours faithfully,
G. S. Kayne.

డా. కాప్రేయి ఉత్తరం సారాంశం

ఈవిషయం తెలుసుకోడానికి మీరు కుతూహలపడవచ్చు; నేను ఈ సంవత్సరం మార్చి నెలనుంచి కొత్త బ్లేడులేమీ కొనలేదు. మీ రెనస్కా సాన సహాయంతో 2 పాతబ్లేడులనే ఉపయోగిస్తూ వస్తున్నాను. ఈ నాలుగుమాసాలుగా ప్రతి రోజూ ఉదయం సుఖమైన క్షౌరం చేసుకొంటూవున్నాను

రెనస్కా రేజరు వెల రు. 1-4-0.
ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకం.

సోల్ సెల్లింగ్ ఏజంట్లు:

స్పెన్సర్ అండ్ కంపెనీ, లిమిటెడ్.

మదరాసు, ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, కరాచీ, సిమ్లా, రావల్పిండి.

విల్కిన్సన్ పెరీరా లిమిటెడ్ వారివద్దనూ, సుప్రసిద్ధ కమిస్టులవద్దనూ, మదరాసు ప్రావిన్సియల్ కో-ఆపరేటివు మార్కెటింగ్ సొసైటీకి సంబంధం గల అన్ని కో-ఆపరేటివు స్టోర్లలోను దొరకును. వ్యాపార వివరములకు వ్రాయగోరెదము.

No. 4

'భారతనాయకులను వదలాలి'

జాతీయప్రభుత్వాన్ని నెలకొల్పాలి

లండనుసభ తీర్మానాలు

లండను, అక్టోబరు 11:— బ్రిటిషు అధికారంలో వున్న ఏచోటునుంచైనా సరే ఇండియాకు ఆహారపదార్థాలు, వైద్యవస్తువులు, ఇతర అవసరాలు పంపవలెననీ, ఇంగుకు నౌకల్లోనూ, విమానాల్లోనూ తగిన చోటు చూపించవలెననీ, అమెరికా వంటి దేశాలనుంచి సరఫరాలు చేయించాలెననీ అరాచకాన్ని కులకక్షలను కరువును అంతమొందించటానికి జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించవలెననీ ఇండియా లీగు అధ్వర్యాన ఇవాళ ఇక్కడ జరిగిన సమావేశంలో తీర్మానించారు.

శ్రీ వి. కె. కృష్ణమీనన్ గారు కరువు ఒక్క బెంగాలులోనే గాక దేశరాష్ట్రం లోపలలో కొన్ని భాగాల్లోనూ కూడా ఉన్నదన్నారు. ఇట్టి క్లిష్టస్థితిలో భారత ప్రభుత్వధర్మం సువ్యక్తం: కరువు ఇవాళే వచ్చిపడలేదు. రెండేళ్లక్రితమే ఇల్లాంటిస్థితి రావచ్చునని కాంగ్రెసు హెచ్చరించివుంది కాని ప్రభుత్వాని కేమాటలు రుచించలేదు.

భారత రాజకీయస్థితిని బ్రిటిషు ప్రభుత్వ విధానం అధ్వాన్నం చెయ్యటమే గాక కరువుకు గూడా కారణమైంది. ప్రజలకు ప్రభుత్వానికి పొత్తులేదు. భావిరాజ్యాంగ విధాల విషయమై క్రిప్సు రాయబార సందర్భంలో భారత నాయకులు పట్టుబట్టలేదు. ఎమెరీగారు ముఖరత్వం వహించి జాతీయప్రభుత్వ స్థాపనే విషమసమస్య అయింది, అని మీనాక్షిగా రన్నారు.

తాత్కాలికంగా జాతీయ ప్రభుత్వం స్థాపించవలెనని రాజకీయ నాయకులను విడుదలచేయవలెనని తిరిగి రాయబారాలు నెరపవలెనని తీర్మానించారు.

బ్రిటిషు ప్రభుత్వ ప్రస్తుత విధానాన్ని గర్హిస్తూ భారతప్రజల బ్రిటిషు ప్రజల విన్నపాలను మరవరాదని ప్రభుత్వాన్ని వేవెల్ ప్రభువునూ హెచ్చరిస్తూ గూడా తీర్మానించారు.

పార్లమెంటులో కార్మిక సభ్యుడైన విలియం డోబీగారు సభకు హాజరుగా లేకపోయాడు.

బెంగాలు క్షామబాధలు

కుంజ్రూ పండితుని ప్రకటన

కలకత్తా, అక్టోబరు 14:— బెంగాలు క్షామబాధలను గురించి పండిత కుంజ్రూ గారు దీర్ఘప్రకటన కావించారు కలకత్తాలో ప్రజల కష్టాలు అతి నిష్ఠురమైన వరకటానికి సందేహం లేకపోయినా, కాంటాయి, టాములుక్ సబ్‌డివిజనుల్లో ప్రజలుపడే బాధలు వర్ణించటానికి అలవికావని కుంజ్రూగారంటున్నారు. 'కాంటాయి పట్టణం చచ్చినవారి పట్టణంలా వుంది ఎక్కడికెళ్లినా ఏవో కొన్నిశవాలు కనిపించనితావులేదు. స్త్రీలు, శిశువులస్థితి అతి దుర్భరంగా వుంది. గ్రామాదులలో ప్రజల స్థితి కాంటాయిలోకంటె హీనం. ప్రభుత్వ ప్రభుత్వేతర సహాయం ఎంతలభిస్తున్నా, ఆహారధాన్యాలు సరఫరా కానందువల్ల వీరివల్ల అమరవలసినంత సహాయం అమరటంలేదు.

గతించినవారిలో చాలామంది భిక్షాటనం వృత్తిగాగల వారేనని అధికారుల అభిప్రాయంగావున్నది. కాని, ఆ అభిప్రాయంతో ఏకీభవించటానికి వీలులేదు; భిక్షమర్థించినవాళ్లల్లో చాలామంది అదివరలో కొద్ది గొప్ప భూమివున్నవాళ్లూ, లేక భూములులేని కార్మికులూ, "24 పరగణాలలోనూ, మిడ్నాపూరు జిల్లాలోనూ కొనటానికి బియ్యం సర్వత్రా లభిస్తున్నవన్నమాట నిజంకాదు. అక్కడక్కడా కొన్ని అంగళ్లలో బియ్యంవున్నమాట నిజమేకాని అంతటా దొరకటంలేదు. బియ్యంపల అధికమాటంచేతనే కాకుండా బియ్యందొరకక పోవటంవల్లకూడా పేదవారు బాధలపాలౌతున్నారు." అనిరి. అధికారేతర సంస్థలు చేస్తున్నపనిని కుంజ్రూగారు ప్రశంసించారు.

న్యూఢిల్లీ, అక్టోబరు 15:— వైస్రాయిగారు నరేంద్రమండలిలో గావించిన వీడ్కోలు ప్రసంగంలో ముస్లిములకు అయిష్టమైన ఫెడరలు స్కీము పట్ల విశ్వాసము మళ్లీ దెలిపి ముస్లిముల మనస్సుకు కష్టము కలిగించినందుకు విచారము దెలుపుతూ ఢిల్లీ ముస్లింలీగు ఈ రాత్రి ఒక తీర్మానము గావించెను.

పాకిస్థాన్ విధానమున తమ సంపూర్ణ విశ్వాసం ప్రకటిస్తూ ఫెడరలు రాజ్యాంగ విధానమును ప్రవేశపెట్టేయడల ముస్లిములు దానిని తీవ్రంగా ప్రతిఘటింపగలరని సభవారు ప్రకటన గావించిరి. ఈసభకు యితరులతోపాటు సరిహద్దురాష్ట్ర ప్రధాని సర్దారు ఔరంగజేబుఖాన్, ఆర్థికమంత్రి అబ్దుల్ రజ్‌ముస్తార్, బెంగాలీ సీలిలు సప్లయిల మంత్రి హెచ్. యస్. సుహరవార్దీ గార్లు కూడా హాజరైరి.

విదేశములలో ప్రచారం

ప్రత్యేకశాఖ ఏర్పరుపబడినది

న్యూఢిల్లీ, అక్టోబరు 16:— విదేశములలో ప్రచారము నిమిత్తమై ఇన్‌ఫర్మేషను బ్రాడ్‌కాస్టింగు డిపార్టుమెంటులో నొక ప్రత్యేకశాఖ యేర్పరుపబడినది. ఈ శాఖకు జోబడి మూడు ఉపశాఖలు పనిచేయును ఒకటి అమెరికాలోను, రెండవది మధ్యప్రాచ్యములోను, మూడవది చైనాలోను ప్రచారముచేయును.

కర్ణాటక రాష్ట్రసమస్య

బొంబాయిగవర్నరు అభిప్రాయం

ధార్వారు, అక్టోబరు 14:— ధార్వారు పురపాలకసంఘంవారి సన్మాన పత్రానికి సమాధానం చెబుతూ బొంబాయిగవర్నరు కర్ణాటకరాష్ట్ర నిర్మాణాన్నిగురించి తమ వ్యక్తిగతాభిప్రాయాన్ని ప్రకటించజాలమనీ, ఈ సమస్య వేరుగా రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిందికాదనీ అన్నారు. సర్ స్టాఫర్డు గారు కొనివచ్చిన రాజ్యాంగ సంస్కరణలలో కొంతవరకు దీనికి సంబంధించిన బీజ ముండియుండవచ్చును. దానిని జాగ్రత్తగా పోషించినచో ప్రత్యేక కర్ణాటక రాష్ట్రనిర్మాణవృక్షముగా వెంపొందియుండేదని చెప్పవచ్చును. ఐనప్పటికీ, ఈ దేశంలో వ్యాపిస్తూవున్న "ఎవరికి వారే" అనుభావం శోచనీయమైనదిగా తలంచేవారుకూడా లేకపోలేదు. ఇందుకు అనుకూల ప్రతికూలవాదములను చర్చజేసి నిర్ణయించడం నాపనికాదు. ఐనా, ఈ ప్రత్యేకరాష్ట్ర భావంయొక్క మంచిచెడ్డలజోలికి పోకుండా, నేను చెప్పగలిగిందేమంటే ఈ రాష్ట్రనిర్మాణాన్ని ప్రేరేపించే స్థానికాభిమానాన్ని నేను అర్థంచేసుకోగలను' అనిరి.

బొంబాయి రాజకీయఖైదీల విడుదల ఆలోచనలు

బొంబాయి, అక్టోబరు 15:— విధ్వంసకార్యములు అల్లరులకు సంబంధించిన నేరాలకు శిక్షింపబడ్డవారిని తప్ప యితర రాజకీయ నేరాలకు శిక్షింపబడ్డవారి కేసులను పరిశీలించి వారిని విడుదల చేయటానికి బొంబాయి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలియుచున్నది అట్టి కేసులు సుమారు 1300 కలవు. శిక్షింపబడిన రాజకీయఖైదీలకేసులు పరిశీలించడం ఇదియే ప్రభుత్వ ప్రథమప్రయత్నం ఇంతకు పూర్వం డిటెన్యూలకేసులు మాత్రమే ఆలోచింపబడుచుండెను.

ఇటీవల కొన్నివారాలలో అనేక డిటెన్యూలు బొంబాయిరాష్ట్రమున పలు జైళ్లలనుండి విడుదలచేయబడిరి. ఇంకా సుమారు 1700 మంది డిటెన్యూలు పలు జైళ్లలో నున్నారు. 700 మంది బెల్గాంజిల్లాలోనే వున్నారు.

సామ్రాజ్య ఆకాశయాన సభాప్రతినిధి

బొంబై, అక్టోబరు 15:— ప్రస్తుతం లండనులో జరుగుతున్న సామ్రాజ్య ఆకాశయానసభకు భారతదేశం తరపున అధికారేతర భారతీయులలో నెవ్వరినిగాని ప్రతినిధిగా పంపనందుకు ఆశాభంగం ప్రకటిస్తూ భారత వర్తకసంఘంవారు ఇండియా ప్రభుత్వంవారికి తంతి నంపిరి.

జమ్మునగరంలో అల్లరుల విచారణ

శ్రీనగరు, అక్టోబరు 15:— జమ్మునగరములో గత మాసం 23, 24 వ తేదులలో జరిగిన అల్లరులను గురించి విచారించేందుకు గాను ఇదివరకు బొంబాయి హైకోర్టు జడ్జిగా పనిజేసిన సర్ గోవింద మార్దోంకర్, నూజీ పాట్నా హైకోర్టు జడ్జి డా॥ ఐ. కే సేన్, జమ్ముకాశ్మీర్ హైకోర్టు జడ్జి క్వాజీ నాసిర్ హుసేనుగార్లను విచారణ సంఘముగా కాశ్మీరు మహారాజుగారు నియమించిరి.

భార్యల నిరశనవ్రతం

హైదరాబాదు, అక్టోబరు 15:— హిందూ స్త్రీల హక్కులను గూర్చిన చట్టానికి నిరసనం దెల్పుటకై కొందరు సనాతనులు కేంద్ర శాసనసభ యెదుట నిరశనవ్రతం చేయనిశ్చయించిరి. వారిని వారించుటకై వారి భార్యలు నిన్నటినుండి అపుడే ఉపవాసం ప్రారంభించిరి. భర్తలు నిరశనవ్రతం చేయము అని ప్రమాణం చేసేవరకు తాము భోజనం చేయమని వారంటున్నారు.

కేరళ గ్రామసేవాసంఘానికి సి. ఆర్. విరాళం

కాలికటు, అక్టోబరు 16:— ఇటీవల సంభవించిన కలరా జాడ్యంవల్ల ఇండ్లులేకుండా పోయిన కుటుంబాలసహాయార్థమై శ్రీ సి. రాజగోపాలాచారిగారు కేరళ గ్రామసేవా సంఘానికి రు 1000 లు విరాళం పంపినట్లు తెలియుచున్నది.

అ.భా.ఆహారసమావేశం

రాష్ట్రప్రతినిధుల అభిప్రాయాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 18:— నేడిచట సమావేశమైన అఖిలభారత ఆహారసభలో భారత ప్రభుత్వ ఆహారశాఖాసభ్యుడు సర్ శ్రీవాస్తవగారి ప్రారంభోపన్యాసానంతరం ఫుడ్ గ్రెయిన్స్ పాలసీ కమిటీవారి రిపోర్టుపై ప్రతినిధులు తమతమ ప్రభుత్వాల అభిప్రాయములను తెలియపరచారు. కొందరు ఉపోద్ఘాతంలో తమ ప్రాంతాలలోని ఆహార స్థితిని నివేదించారు.

అస్సాం, సరిహద్దురాష్ట్రాల ప్రభావులు సామాన్యంగా కమిటీవారి రిపోర్టును హర్షిస్తూ కేంద్రప్రభుత్వానికి పరిపూర్ణ సహకారం చేస్తామన్నారు.

పంజాబు మంత్రి సర్ చోయిత్‌రాం గారు సంగరాష్ట్రానికి ఇతర ప్రాంతాలకు అందరికన్న యెక్కువ ఆహారపదార్థాలు పంపినట్లు సభ్యులకు అందచేసిన విజ్ఞప్తి ద్వారా తెలుస్తోందనీ, మిగలు రాష్ట్రాల్లోనూ, ముఖ్యంగా తమ రాష్ట్రంలోనూ రేషనింగ్, ధరల కంట్రోలు తమకు గిట్టవంటూ గర్జించారు.

సింధు ప్రధాని సర్ హిదయతుల్లా ధరల కంట్రోలుఅవశ్యముఆచరణీయమనీ, గోధుమ మణుకు 1 కి రూ 7 గాని లేక రూ 8 గాని లేక 9 చొప్పున గాని ధరల కంట్రోలు పెడితే పంజాబు రాష్ట్రంవారు తమతో తూగటానికి సిద్ధంగావున్నరా అని అడిగారు

బొంబాయి ప్రతినిధి సదరు రిపోర్టును దరహంపై ఆమోదిస్తూ కేంద్ర ప్రభుత్వము కంట్రోలు, విభేదాలు వచ్చినప్పుడు ఆర్బిట్రేషను అనే అంశ తాము చాలా ముఖ్యముగా ఎంచుకుంటున్నామన్నారు.

సంయుక్తరాష్ట్రాల ప్రతినిధి తమ రాష్ట్రంలో 64 పట్నాలలో 41% జనాభాకు రేషన్ పద్ధతివంటి దానిపైనే నడిపిస్తున్నామనీ, కమిటీవారి రిపోర్టును తాము మొత్తం మీద ఆమోదించినా, కొన్ని ముఖ్యాంశాలలో తాము ఏకీభవించమనీ, తమ పద్ధతే ఉత్తమ మౌటంవల్ల ప్రత్యేకం రేషనింగ్ తమ కిష్టంలేదన్నారు. మధ్యరాష్ట్రాల ప్రతినిధి రిపోర్టుకు సామాన్యంగా తాము ఆమోదిస్తున్నామంటూ వ్యవసాయప్రాంత పట్నాల్లో రేషనింగ్ బాగుండదని తామనుకోమన్నారు.

బీహార్ ప్రతినిధి బీహార్‌లోటు రాష్ట్రమంటూ రేషనింగ్, సప్లయిలు, ధరల కంట్రోలు అవసరమన్నారు తమ రాష్ట్రంలో సగానికి సగం ధరలు తగ్గించామన్నారు.

వంగరాష్ట్రమంత్రి సుహ్రావర్దీ గారు స్వేచ్ఛావాణిజ్యమే క్లిష్టస్థితిలో తమను రక్షించినదంటూ అధికారేతర సహాయాన్ని చాలా అర్థించారు.

సర్ సి. పి. రామస్వామయ్యరుగారు ఆర్థికంగా భారతదేశమంతా ఏకంగా పరిగణించాలంటూ, భారతీయుల చేతుల్లో పరిపాలనవున్న ప్రాంతాల్లో ఈదుస్థితి వచ్చినదనటం దుష్ప్రచారమంటూ తిరువాంకూరు కొచ్చినులకు సహాయాన్ని అర్థించారు.

హైద్రాబాద్, బికనీర్, తదితర సంస్థానాల ప్రతినిధులు కొందరు మాట్లాడారు.

తరువాత 1943-44 ఆహార ప్రదార్థాల నేకగణ, రేషనింగ్ విధాన సందర్భాన చర్చలు జరిగినమీదట లోటు, మిగులు సమస్యలలో ఆర్బిట్రేషను కేంద్రప్రభుత్వానికే వదలివెయ్య సభవా రంగీకరించారు. పూర్తి రేషనింగు పెట్టకుండా వుంటే లోటు ప్రాంతాలకు ధాన్యాన్ని పంపటానికి వీలౌతుందని సంయుక్త రాష్ట్రాలవారి సూచనను చాల రాష్ట్రాలు సంస్థానాలు బలపరచినయ్. రేషనింగు అవ్యయిజరు కిర్బీగారు రేషనింగువల్ల బొంబాయిలో ఏడాదికి తలకు రూ 1 కన్న హెచ్చు ఖర్చులేదనీ, రేషనింగువల్ల చాలా ప్రయోజన మున్నదనీ చెప్పారు.

రేపు చర్చల అనంతరం సాయంకాలము 5 గంటలకు కేంద్రప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ వాణిజ్య సభ్యుడు సర్ అజీజుల్ హక్ గారొక ప్రకటనను గావిస్తారు.

హైదరాబాదులో రేషనింగు

హైద్రాబాదు, అక్టోబరు 18:— హైదరాబాదులో త్వరలోనే రేషనింగు ప్రారంభింపబడ బోవుచున్నట్లు రూఢిగా తెలియవచ్చినది.

మదరాసు విశ్వ విద్యాలయం

మదరాసు, అక్టోబరు 16:— పై విశ్వ విద్యాలయం యఫ్. ఇ. బి. ఇ. పరీక్షా ఫలితాలు అక్టోబరు 19 వ తేదీని ప్రకటింపబడును.

వర్తకునికి శిక్ష

మదరాసులో అన్నాపిళ్లై వీధియందు బియ్యం వర్తకుడు రంగనాథంచెట్టి స్టాకు పుస్తకంలో లెక్క సరిగారాయక, సరియైన రసీదులివ్వక బియ్యం అమ్మినందుకు రూ 1000 జరిమానా విధించబడెను.

అనకాపల్లి మునిసిపలు అధ్యక్షులు

అనకాపల్లి మునిసిపలు సంఘాధ్యక్షులు ఎస్. బి. నాయుడుపాత్రుడు గారిపై విశ్వాసరాహిత్యతీర్మానం గావింపబడినదున ప్రభుత్వంవారాతని ఉద్యోగంనుండి తొలగించిరి.

COIR BELTS FOR MILLS.
Beautiful Coir Mats&Matting rolls. Very cheap-Indian Make.
Sole Agents for Andhra Districts:—
GOUTAMI & CO.,
Cocanada.

ప్రకటన

"గౌతమి ఏజన్సీ, పో. బా. 395, మౌంటురోడ్డు, మద్రాసువారు ఆంధ్రా జిల్లాలలోని నమ్మకమైన మాన్యుఫాక్చరర్లు కొంతమంది తరఫున మద్రాసులో ప్రాతినిధ్యముగొని పనిచేయ నభిలషించుచున్నారు. మంచి బ్యాంకు రిఫరెన్సులు కలవు"

'సూర్యప్రభ' దీపావళిసంచిక

చక్కని మూడురంగుల ముఖచిత్రంతో అందమైన ఆర్టు పేపరు మెట్లతో, చక్కని కథలు, వైద్యవిషయాలు, సినీమా సంగతులతో 28-10-43 దీపావళినాటికి వెలువడుతుంది. 60 పేజీలు వెల 4 అణాలు మాత్రమే. రు 0-4-6 స్టాంపులు పంపిన వారికి పోస్టు ద్వారా పంపబడును సంవత్సరం చందా రూ 1-12-0. ఏజంట్లకు:- మీకు కావలసిన కాపీలకు ముందుగా డబ్బుపంపుతూ వెంటనే ఆర్డరు పంపాలి.

మేనేజరు:— సూర్యప్రభ,
53, గోవిందప్పనాయకన్ వీధి, మదరాసు.

పాత్రుడుగారి బాలసంజీవిని

లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

నెం. 7, సారంగపాణి కోయిల్ యీస్టుస్ట్రీటు, కుంభకోణము. | తిరుచినాపల్లి బ్రాంచి: 18, అండార్ వీధి, తెప్పకుళం.

మేహాధ్వంసిని

శరీరము కృశించి మానవుని జీవచ్ఛవము లేయు ఫిరంగిపుండు, మేహవాయువు, మేహవ్రణము; మేహజ్వరము, చర్మవ్యాధులు, కీళ్ల నొప్పులను "మేహధ్వంసిని" నివారించి, రక్తమును శుద్ధిపరచి నరములకు శక్తినిచ్చును. సేవించుటకు రుచికరము, పొద్దుగా పథ్యము లేదు. ఇంజక్షనులు అవసరము లేకుండ గనోరియా, మేహములకు అద్భుతముగా పనిచేయును.

పెద్దసీసా 1-కి రు. 4-4-0
మీడియం ,, 2-6-0
చిన్నసీసా ,, 1-4-0

ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,
చిక్‌పేట్, బెంగుళూరు సిటీ.

నాణ్యము, బరువు, చౌకధరలకు

రోషక్ సబ్బులనే తప్పక వాడుడు.

రోజ్ - ది రాక్స్

కార్బాలిక్ 36%

సోల్ యేజంటు:—

ఆర్. ఎన్. రాజన్,
43, బందరు వీధి, మద్రాసు.

మెజిస్టిక్ డైమండ్ వర్క్స్ పెద్దబజారు, తిరుచినాపల్లి.

ధరలపట్టీ. నికరమైన ధరలు.

వి. పి. పి. ద్వారా మాత్రమే పంపబడును.

నం. 1 చక్రాకార నిత్యరేట్ పట్టి ఎరక్కములాల పైజు		రంగాను డైమండ్సు పైజు		మొదటి రకం	రెండవ రకం
2¾	కారట్టు 1-కి రు. 1 12	2¾ నుంచి 4 వరకు	100 ... ... హ్యూ.	72 0	68 0
3	,, ,, 1 14	5 6	,, ... ,,	62 0	57 0
4	,, ,, 2 0	7 8	,, ... ,,	52 0	47 0
5	,, ,, 2 2	9 10	,, ... ,,	43 0	39 0
6	,, ,, 2 4	11 నుంచి 20 వరకు	,, ... ,,	37 0	34 0
7 & 8	,, ,, 2 6	21 నుంచి 30 వరకు	,, ... ,,	34 0	31 0
9 & 10	,, ,, 2 8	31 నుంచి 60 వరకు	,, ... ,,	30 0	26 0
11 మొదలు 12 వరకు	,, ,, 2 10	½ కారట్టు, అందుకుపైన	... ... ,,	2 8	...
13 మొదలు 15 వరకు	,, ,, 2 12				
నన్నము కోడి ఒకటింటికి	,, 3 0				

ఎ. బాపుసాహెబు. (ప్రొప్రయిటరు) మరాపు నగలువర్తకులు.

గర్భనాల్ (రిజిస్టర్డు)

గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులకు అమోఘమైన చికిత్స.

ఒకసారి వాడిచూచిన దానిగుణము తెలియగలదు.

కమిస్టు లందరివద్ద దొరకును.

కాట్మి (సి. పి.) నుండి ఒక స్త్రీ వ్రాయుచున్నది:— మీమందు నాకు బాగా పనిచేసినది. పీపులోను, పొత్తికడుపులోను భరింపరాని బాధయుండెడిది. ఇంగ్లీషుమందులు యెన్ని తీసికున్నను ప్రయోజనం లేకపోయెను. నా స్నేహితురా లొకరు మీమందును గురించి చెప్పగా నేను వాడితిని. ఇపుడు బాగా స్వస్థత చేకూరినది. నేను దానిని కొంతమంది నా స్నేహితురాండ్రకు గూడ శిఫారసు చేయుచున్నాను.

(సం.).....

విజయ ఫార్మసీ, - త్రిచూరు.

ALL KINDS OF GENUINE AND RELIABLE MEDICAL PRODUCTS.

STANDARDISED UNDER MOST HYGIENIC CONDITIONS AND THOROUGHLY RELIABLE.

Medicinal Ampoules, Biological Extracts, Colloid Products, Malt Compounds, Vitamin Preparations, Medicinal Specialities, ETC; ETC;

THE EASTERN DRUG CO.,
Manufacturing Chemists,
MASULIPATAM (S. India).



యువకుడా! కొంచెమాగుము!

ఇపుడు నీజీవితం సుఖంగానే వుంది. ముందు యెట్లా జరుగుతుందో నీకు తెలియునా? నీరాబడి యెప్పుడూ ఒకేమోస్తరుగా వుంటుందా? నీకు వివాహమై కుటుంబభారం నెత్తిన పడ్డప్పుడు, వారి భవిష్యత్ సౌఖ్యానికి నీవేమి గ్యారంటీయిస్తావు. జీవిత భీమాయే దానికి ప్రత్యుత్తరం.

వివిధ జీవితభీమాసంస్థలవారి పదుపాయాలను, ఒకదానికొకటి పోల్చిచూడుము. అన్నిటిలో యూనియన్ లైఫ్ నీకు మంచి లాభాలను యిస్తుందనికూడా తెల్సుకోగలవు. అంతేగాక యీరోజుల్లో యూనియన్ జీవితపాలసీయే మంచిపెట్టుబడి. ఈకంపెనీప్రతినిధితో సంప్రదించిన నీకు లాభకరంగా వుంటుంది.

జే. ఎం. అఖానేగారు, మేనేజింగు డైరెక్టరు.

యూనియన్ లైఫ్

అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
(సామ్రాట్టులకు సామాన్యమానవులకు అక్కరకు వచ్చు కంపెని)
హెడ్ ఆఫీసు: ఫోర్టు, బొంబాయి.

బ్రాంచీలు:-సూరట్, బరోడ, అహమ్మదాబాదు, రాజకోట, కరాచి, ధార్వాడ్, కొల్హాపూర్, జాగపూర్, మద్రాసు, కొలంబో. చీఫ్ ఏజన్సీస్:-కలకత్తా, అమరావతి, జాంజిబార్, ఇండియా, సిలోను, బ్రిటిష్ యీస్టు ఆఫ్రికా అటా ఏజన్సీలుకలవు. "యూనియన్ లైఫ్" పాలిసీలు హెచ్చుప్రీమియంలేకుండ, శత్రువస్తాలనుండి రక్షణయొసంగును.

మద్రాసుప్రెసిడెన్సీ అంతటను, పలుకుబడిగల ఏజంట్లు, ఆర్గనైజర్లు కావలెను

బ్రాంచి శెక్రటరీకి వ్రాయుడు:

యూనియన్ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
9, ఆర్మీనియన్ వీధి, వై.ఎం.ఐ.ఏ. బిల్డింగు, :: :: మద్రాసు.

ఆంధ్రదేశమున రోగులందరకు

సంపూర్ణారోగ్యంకలుగుతుందనే ధైర్యం యిదిగో!

సమర్థుడైన వైద్యుని సలహా, ప్రశస్తమైన ఆయుర్వేద ఔషధములు - ఈ రెండు సమకూరితే సంపూర్ణమైన క్రొత్తఆరోగ్యం శీఘ్రంగా కలుగకుండా ఎన్నడూ తప్పిపోదు. కొప్పరకం ఆయుర్వేద ఔషధాలు, సాధనఔషధాలయవారి అన్ని బ్రాంచీలలోను, సెల్లింగు ఏజెంట్లవద్దను దొరకును. ఆంధ్రదేశమందలి ప్రతిపట్టణంలో అందరికి ఉచితముగా యిదిగో మంచి వైద్యసలహా దొరకుచున్నది.

సాహిత్యోపాధ్యాయ కవిరాజ శ్రీ రాజాని కాంతో విశ్వాస్, వైద్యశాస్త్రి, కవిభూషణగారు, (గవర్నమెంటు రిజిస్ట్రేషన్ నెం. 6001, కలకత్తా) బెంగాలులో సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు అందరికి ఉచితంగా వైద్యసలహా యివ్వటానికి ఆంధ్రదేశంలో సంచారం చేస్తున్నారు. వారి సంచార కార్యక్రమము యీదిగువ తెలుపబడినది.

తేది	పట్టణము.	స్థలము.	వేళ.
17-10-43 } 18-10-43	కాకినాడ	మెసర్సు హెల్తు అండ్ కో, కాలేజి స్ట్రీట్.	ఉ॥గం. 8 to 11-30 వరకు సా॥ గం. 4 to 7 వరకు
20-10-43 } 21-10-43	రామచంద్రాపురం	మెసర్సు లక్ష్మి మెడికల్ స్టోర్సు.	,, ,,
22-10-43 } 23-10-43	రాజమండ్రి	మెసర్సు డ్రగ్ హౌస్.	,, ,,

ఇట్లాంటి అవకాశం తరచురాదు. దీనిని వినియోగించుకొనండి. జీవితం, ఆరోగ్యంవిషయంలో దిగులుపడకండి. వ్యాధి ఎంత పురాణమైనదైనా గడ్డుదైనా ఫరవాలేదు. కవిరాజ విశ్వాస్‌గారి సలహాపైన సాధన ఔషధాలయవారి శ్రేష్ఠమైన ఆయుర్వేద ఔషధాలను వాడిన మీకు తప్పక నయమగును.

సాధనఔషధాలయపు అధ్యక్షులు:

డాక్టరు జోగేశ్ చంద్ర ఘోష్ ఎం.ఏ., ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) యిదివరలో భగల్‌పూరు కళాశాలలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

ఆంధ్ర, దక్షిణమండలాలు, నైజాం రాష్ట్రాలకు సోల్ ఏజంట్లు:—

శ్రీ నివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు
రేపల్లె (గుంటూరు జిల్లా)

భూషణుల అమ్మకము

ఏలూరు కు సమీపములోనున్న 42 ఎ. మాగాణి, 22 ఎ మెరక కలసియున్న ఏకఖండము, సుమారు 35 పుట్లు పంట సహా రు. 23000/-లకు 30-11-43 లోపల మొత్తముగా గాని, విడిగాగాని అమ్మబడును. వివరములకు అత్యం రాజరాజేశ్వరరావు, జమీందార్ శిల్కు-పాష్, ఏలూరు.

టెండరు నోటీసు

విజయనగరం మునిసిపాలిటీ పశువుల డిపోలకు 31-3-1944 తేదీతో అంతమైనకాలమువరకు 1,60,000 పౌనుల ఎండుగడ్డిని సరఫరాచేయుటకు, టెండర్లు కోరబడుచున్నవి. ఇతరవివరములు, విజయనగరం మునిసిపల్ హెల్తుఆఫీసరుగారి వద్దనుంచి తెల్సుకొనవచ్చును.

మునిసిపల్ ఆఫీసు, విజయనగరం, 8-10-43. } సి. పి. సుబ్రహ్మణ్యన్, మునిసిపల్ కమీషనరు.

ప్రకటన

శ్రీ వెంకటరమణయ్య మెమోరియల్ చెడుగుడు టూర్నమెంట్సు, ఏలూరు.

నవంబరు నెలలో ఏలూరు పడమర వీధి వ్యాయామ సంఘంలో జరగును. పోటీలో పాల్గొనగోరువారు తమ దరఖాస్తులను రు. 2-0 0 రుసుముతో 31-10-43 తేదీలోపుగా ఈ దిగువ అడ్రసుకు పంపవలెను. ఇతర వివరములకు:—కమ్ముల అప్పన్న, పడమరవీధి, ఏలూరు.

కావలెను

ఇండియా అంతటను సప్లయిచేయబడుచున్న మా ఆయిల్ యింజనులకు పని చేయుటకు స్వానుభవము యోగ్యతలు కలిగిన మెకానిక్కులు కావలెను. అచ్చ అనుభవమునుబట్టి జీతము యివ్వబడును. లోగడ అనుభవము, యోగ్యతా పత్రములు వగైరాలతో దరఖాస్తులు పంపుకొనుడు.

Cooper Engineering Ltd,
Satara Road.

నమ్మకమైన, గుణవంతములైన, సమస్త ఆయుర్వేద ఔషధములు

దొరకు స్థలము:

శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,

హెడ్డాఫీసు: ఏలూరు.
కేటలాగు, సలహా ఉచితము.



"భావుకత్వము - రంజకత్వము"

ఆంధ్ర, దాక్షిణాత్యగాయకుల ప్రత్యేక ప్రతిభలు

బందరులో శ్రీహరి నాగభూషణం గారి ప్రసంగం

బందరు, అక్టోబరు 12:— నిన్నసాయంకాలము శ్రీసాంగవేద పాఠశాలా భవనమునందు, కృష్ణామండల సంగీత పరిషత్సమావేశము జయప్రదముగా ముగిసెను. సుప్రసిద్ధ గాయకులను శ్రీ పిరాట్ల శంకరయ్యగారు అధ్యక్షత వహించిరి.

వక్తలలో నొకరు, అధ్యక్షుల గానకౌశలమును, పాండిత్యమును భక్తిభావమును కొనియాడుచు, ఆంధ్రగానము, కర్నాటక సంప్రదాయమును అనుసరించి, పెంపొందుచున్నదనియు, తమిళ గానము, భోగము మెరుపులతో నిండియుండుననియు వాక్రుచ్చిరి. ఈ మాటలు వినినతోడనే శ్రీ వాగ్గేయకార హరినాగభూషణముగారు, అట్లు నిరసించి మాట్లాడుట తగదనియు, అది క్రమ భిన్నముగా నున్నదనియు, సెలవిచ్చుచు, ఆ ఉపన్యాసకులను, తాము చేసిన రిమార్కులను ఉపసంహరింపవలసినదనియు కోరిరి. కొంత వాగ్వాదము జరిగిన పిమ్మట మొదటివక్త, తామాడిన మాటలను ఉపసంహరించుకొనుచుంటి మని నుడివిరి. తాము అట్టి రిమార్కులను అందరిని గురించి చేయలేదనియు, శాస్త్రము ననుసరించి పాడెడు మహాపండితులు శ్రీ త్యాగరు వరదాచారిగారివంటి వారు ఉండుట తమకు తెలియనిది కాదనియు సమర్థించికొనిరి.

హరినాగభూషణంగారి ప్రసంగం

శ్రీ నాగభూషణముగారు, పిమ్మటలేచి, "సంగీతమన్నదేమి" గాయకుని లక్షణము లెట్లుండవలెను, అను అంశమును గురించి, విపులముగ శాస్త్రసంప్రదాయములను ఉదాహరించుచు, ప్రసంగించిరి. గాయకునకు, "రంజకత్వము," "భావుకత్వము" అను ప్రధానలక్షణములు విధింపబడినవనియు, అందు రంజకత్వము (సభను రంజింపజేయుటవంటివి) తమిళ గాయకులయందు విశేషముగ కన్పట్టుచున్నదనియు నిరూపించిరి. అందుకు ఆధునికులలో తార్కాణముగ శ్రీ అరియకుడి రామానుజయ్యంగారిని పేర్కొనుచు, వారి పాటను ప్రశంసించిరి. సంగీతము, కాలాను క్రమముగ వృద్ధిని మార్పును పొందుచుండు ననియు, తమ విషయము తాము చూచికొన్నను 30 సంవత్సరముల క్రింద పాడినట్లు 20 సంవత్సరముల క్రింద పాడలేదని, తరువాత 10 సంవత్సరములో, తమ పాట మరి కొంతమార్పు చెందెననియు, యిటీవల ఇంకను కొన్ని మార్పులను పొందినదనియు సెలవిచ్చిరి. ఒక వ్యక్తి స్వానుభవములోనే యిట్లుండిన, దేశము మొత్తమునందు, కాలాను గతముగ, సంగీతవిద్య యెట్టి మార్పులను చెంది యుండునో ఊహించుకొన వచ్చుననిరి. ఇట్టి సందర్భమున, కర్నాటక గానము, యేకరూపముగనే, యేమార్పును లేక యుండవలెననియు, మార్పు చెందిన అది చెడిపోవుననియు అనుకొనుట శుద్ధ పొరబాటులనిరి. తమిళులు, రంజకత్వమందును, అందు భావుకత్వమందును, ప్రసిద్ధి గాంచిరని వాక్రుచ్చిరి.

దాక్షిణాత్యులగాన కౌశలమును కొనియాడుచు కీర్తిశేషులగు శ్రీ కోనేరురాజపురం వైద్యనాథయ్యరుగారి అద్భుత ప్రతిభను ప్రశంసించిరి. అతడు మహనీయుడు, ఆదర్శపురుషుడు అని వక్కాణించిరి. పిమ్మట శ్రీ తిరుకోడికావల్ కృష్ణయ్యరుగారినిగూర్చి చెప్పుచు వారు తమ గురువులనియు, మహానుభావులనియు అనిరి. తరువాత శ్రీ గోవిందస్వామి పిళ్లైగారిని ప్రశంసించిరి. ఇతరులను దూషించుట, వారికి కళంకములను ఆపాదించుట అసభ్యమని హెచ్చరించిరి.

—

కుటుంబాల ఇంటర్వ్యూలు

మదరాసు, అక్టోబరు 14:— ప్రభుత్వ ప్రకటన:— 1942 ఆగస్టు శాసనోల్లంఘనం సందర్భమున నిర్బంధింపబడినవారిని నెలకొనారి వారిబంధువులు చూచుటకవకాశం ఒసంగబడునని 8-9-43 తేదీన ప్రకటించబడెను. కుటుంబం అంటే ఎవరో అని సందేహాలు కలుగుచున్నందున ప్రభుత్వంవారు యిట్లు స్పష్టపరచుచున్నారు.

భార్య లేక భర్త తండ్రి తల్లి సోదరుడు సోదరి, కుమారుడు, కుమార్తె, వారిభార్య లేక భర్త, మేనత్త మేనమామ లేక వారిబిడ్డలు మాతాపితామహులు, మనుమలు, కుటుంబంలో చెందినవారగుదురు. అట్టివారు దర్శనానికి పైదీవున్న దరఖాస్తులు జెయిలు సూపరెంటుకు పంపుకోవలెను. వీరుగాక యితర బంధువులు దరఖాస్తులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపాలి. 12 సంవత్సరముల పైబడినవారు మినహాయించి యితరులు ముగ్గురికిమించి అనుమతించబడరు. కాలందరు నెలలో ఎప్పుడైన ఒకసారి చూడవచ్చును. ఒకసారి చూసేక తిరిగి చూడడానికి 30 రోజులు గడవాలను నియమం లేదు.

కృష్ణాబోర్డు మిడిల్ స్కూళ్ల రద్దు

జిల్లా విద్యాశాఖాధికారిగారి సిఫార్సులు

(మా విలేఖరులవద్దనుండి)

బందరు, అక్టోబరు 12:— కృష్ణాజిల్లా బోర్డువారు 1944-45 సంవత్సరపు బడ్జెటును ఈ నెలాఖరునకు ప్రభుత్వమునకు పంపవలసియున్నది. లోగడ బోర్డువారు శెకండరీపాఠశాలలో జరిపిన రిట్రెంచిమెంటును విద్యాశాఖాధికారులతో ఆలోచించకుండా ఎందుకుచేసిరని ప్రభుత్వమువారు ప్రశ్నించిన విషయము పాఠకులకు ఈ పత్రికద్వారా తెలిసియేయున్నది.

1944-45 సంవత్సరపు బడ్జెటు అంచనాల సందర్భమున శెకండరీపాఠశాలలు హెచ్చుసుటచే కృష్ణాజిల్లా విద్యాధికారిగారి సూచనలప్రకారము ఆదాయములేని కొండపల్లి కపిలేశ్వరపురం పెడసనగల్లు గ్రామములలోని మిడిల్ స్కూళ్లను తీసివేయుటకు పరిశీలనకు ప్రభుత్వమునకు వ్రాసిరని తెలియుచున్నది. ఆదాయము లేకపోవుటయే గాక ఈ పాఠశాలలు బెజవాడ, తాడంకి, పామర్రుగ్రామములలోయున్న హైస్కూళ్లకు సమీపమునగానున్నందున పై మూడుగ్రామములలో మిడిల్ స్కూళ్లు అనవసరమని విద్యాశాఖాధికారిగారు సిఫార్సుచేసిరనియు, నందిగామ అవనిగడ్డ హైస్కూళ్లలోని టీచరీ శెక్షనులను పూర్తిగా తీసివెయ్యవలెననియు, నిమ్నజాతులు, మహమ్మదీయులకు యిబ్బంది కలుగనటుల పాఠశాలల రద్దు చేయరాదనియు బోర్డువారికి విద్యాశాఖాధికారి సిఫార్సుచేసినటుల తెలియుచున్నది.

మూడు మిడిల్ స్కూళ్ల రద్దువల్ల 3 ఎల్ టీలు, 11 శెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు 3 తెలుగుపండితులు, 3 హిందీ ఉపాధ్యాయులు, 3 డ్రాయింగుమాస్టర్లు, 3 మహిళలు, 3 జవానులు 3 తోటమాలీలు నిరుద్యోగులగుదు రని తెలియుచున్నది.

బరంపురంలో మలేరియా చావులు

రోజుకిమనూరు 2 వేలవందికి క్వినైన్ నీళ్లు సప్లయి

బరంపురం, అక్టోబరు 12:—గత 2 మాసములై యిచ్చట ఒకరకపు మలేరియా ప్రవేశించి పట్టణములో ముప్పాతిక జనానికి వ్యాపించింది. క్వినైన్ అపజేలేకకొన్నాళ్లు, తగినంత లేక కొన్నాళ్లు చాలా మంది మందులేని కొరతవల్ల చనిపోయారు చనిపోతున్నారు. ఇటీవల మ్యునిసిపాలిటీ కొద్దిగా క్వినైన్ మ్యునిసిపల్ డిస్పెన్సరీలకు, గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు ఆసుపత్రికి సప్లయి చేయబడినది. బరంపురం పశ్చిమ ఉత్తర దక్షిణములలో యీ మలేరియా చాలా తీవ్రరూపం దాల్చుటచే ఆ ప్రాంతము మలేరియా ప్రాంతమైపోయినది. గత పది దినములలో 6 ప్రాంతములలో టిక్కట్ల సిష్టమునైని నిత్యము క్వినైన్ నీళ్లు యిచ్చుచున్నారు. రోజు 1 కి ఒక్కొక్క సెంటరులో 800 మందికి పైగా యీ నీళ్లు తీసుకొని పోతున్నారు. ఔషధంచేత తిన తిండిలేక రోడ్డుమీద కొందరు చనిపోతున్నారు.

పబ్లిసిటీ లేని కారణంచేతనే గంజాం జిల్లాలో ముఖ్యముగా బరంపురంలో ఔషధచేత - మలేరియా, ఏడిస్ గ్రీలతో ప్రజలను పీల్చి పిప్పిచేసి మృత్యుముఖమున కెరచేయుచున్నదో యితరజిల్లావారు, రాష్ట్రాలవారు తెలుసుకో లేకపోతున్నారు. బెంగాల్ తగినంత పబ్లిసిటీ యిస్తూవుండ బట్టే పడయదగిన సహాయాన్ని తేలిగ్గా పొందగలుగుతోంది. బరంపురంలో ఔషధంవల్లను, మలేరియావల్లను ఎంతెంత మంది నిత్యం చనిపోతున్నారో, మ్యునిసిపాలిటీ, ప్రభుత్వము ఏ రీతిగా చర్యతీసుకుంటున్నదో ప్రచురించు చుండుట అవసరమని ఇప్పటి ప్రముఖులు అభిప్రాయం తెలుపుచున్నారు.

అశోకా - వీట్

స్త్రీల జననేంద్రియాలకు అమోఘంగాగుణాన్నిచ్చు ఈదివ్యౌషధము అమూల్యమైన ఓషధులచే తయారు చేయబడినది. గర్భస్రావం, స్త్రీల గ్రంథుల బలహీనతను పోగొట్టుటలో మిక్కిలి ప్రశస్తమైనది. ఋతువ్యాధులకు బాగుగా పనిచేయును. మాత్రాశయరోగాలకుఔషధరాజము. (3)

RAYMANN LABORATORIES,
Post Box No. 12210 - Calcutta
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

RANIPEN
RANIPEN
KALES SALES ASSOCIATION
FORT BOMBAY

నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనుడు

"విలైట్ హైరాయిలు" (రిజిష్టర్డు)

వెంట్రుకలు యింతవరకినా నరలే, అమూలాగ్రంగా నల్లగా మిగనిగలాడునట్లు చేయును. ఇది 10 నంబరులు పైగా డాక్టర్లచే వాడబడి విఫలమైనదే వాడబడి విఫలమైనదే నవి. రంగుచేయుటం మాన వెయ్యండి. నేటినుండే విలైట్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు గంటే పోస్టేజి ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో,
286, చైనాబజారురోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు:—సి. జే. సేల్, 2, బందర్ వీధి, మద్రాసు, న్యూ స్ట్రీట్, తిరుపతి

గొప్ప తరగతి గడియారాలు తక్కువ ధరలకు

గడియారాలు దినమంతా పూర్తిగా నిలచిపోయినా మేము చవకధరలకే అమ్ముచున్నాము. అబ్బురమైన కాలం చూపును. 5 నం॥ లు గ్యారంటీ. క్రోమియం కేసు రిస్టువాచి రూ. 16-8-0 గోల్డ్ రూ. 18-8-0, లేడీస్సైజు రూ. 20/-రోల్డు గోల్డు రూ. 25/- క్వాలంగ్యులర్ రూ. 30/-శిష్టమైనది. 4 జాయిలు కలది రూ. 35/- రోల్డు గోల్డు, 10 నం॥ గ్యారంటీ రూ. 38/- పోస్టేజి అ. 10/- ఏరంటికి ఆర్డరుయిచ్చినా పోస్టేజి ఉచితము.

H. DAVID & Co., (A. P.)
Post Box No. 11424, Calcutta.

వనస్పతి సంబంధమైన సుఖవిరేచనకారి

మలబద్ధకముచేతను, దానివలన కలిగే జబ్బుచేతను యేల బాధపడెదరు? లిక్సెన్ సేవించినచో మలబద్ధకము శీఘ్రముగ నివారణయగును.

మలబద్ధకమువలన అలసట, అజీర్తి, మనస్సు క్రుంగుట, పిత్తము, ఆకలిమాంద్యము, తలనొప్పి, నిద్రలేకపోవుట, ధాతుక్షయము, ఇతర జబ్బులు కలుగుచున్నవి.

లిక్సెన్ రెండువిధములుగాచేయబడుచున్నది. లిక్సెన్ యెలిక్సిర్—ద్రవరూపము—మరియు లిక్సెన్ లోజెంజెస్. మీకు కావలసిన దానిని తీసికొనుడు.

LIXEN

అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.
(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటు చేయబడినది.)
క్లయివ్ బిల్డింగ్సు, కలకత్తా.



L.2.137.

MANUFACTURERS, STOCKISTS, DEALERS, Etc.

In Chemicals, Dyes, Perfumery, & Essential oils, Manures, Sulphur, Medicines, etc., etc. should write their enquiries for sales and purchases to:—

R. S. KOTHARY & CO.,
7, Karbala Mohammad Street,
CALCUTTA.
Post Box No. 630. :: Tele: 'OVERMATCH'



ఫౌంటెన్ కలములు

నాణ్యమైన రకం
సరసమైన ధరలకు లభించును.
అన్నిటికి 14 క్యా॥ బంగారు పాళీలు అమర్చబడినవి.

"యాక్టివు"
ప్రెడ్ యంత్రముగల సెల్ఫుఫిలింగు కలము
మేజర్ రు. 25/- మైనర్ రు. 19/8

"కామెల్"
అందమైన కలం. మామూలు మోస్తరు నలుపు లేక మెరిసిపోయే గోధుమవన్నె రంగులు కలవి.
రూ. 17/8

"అక్వా"
సిరా కనబడేగొట్టము. రకరకాల అందమైన రంగులు గలవు
రూ. 35/-

"రోవర్"
మామూలురకం. గోధుమవన్నె, నలుపుకలిసిన రంగు
రూ. 16/8

పి. ఆర్. అండ్ సన్సు, లిమిటెడ్.,
మద్రాసు — ఉదకమండలం.

రక్త-దోషాంతక

రక్తశుద్ధికి, చర్మవ్యాధులకు, జీర్ణించిన మేహము, గనేరియావ్యాధులకు అమోఘంగా పనిచేస్తుంది.

6 ఔ॥ ప్యాకెట్టు రూ. 1—4—0
16 ఔ॥ ,, ,, 3—0—0

DECCAN AYURVEDASHRAM PHARMACY LTD.

డెక్కన్ ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్

సుల్తాన్‌బజారు, హైదరాబాదు (డక్కన్).
బ్రాంచి: ముకరంజాహిరోడు, వరంగల్.



గుఱ్ఱంమార్కు
అహ్మదాంజనము

బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది.

అహ్మదాంజన్ డిపో, బెంగుళూరు సిటి.

Edited Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.